ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 74343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్.

ఆంధ్రజ్యోతి, పో.బా. నెం. 334, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

123315

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు • సికింద్రాబాదు • విజయవాడ • విశాఖపట్నం • గుంటూరు

సంపుటి 12 :: సంచిక 258 | విజయవాడ, మార్చి 21, 1972 మంగళవారం | 6 పేజీలు · 18 పైసలు (Inclusive of Excise Duty)

రాష్ట్రంలో 29 మందితో నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకారం

కొత్తగా జలగం, హయగ్రీవాచారి, సాగి సూర్యనారాయణరాజు, లుకలాపు, నరసారెడ్డి, అంజయ్య, మండలి.

శ్రీమతి జయప్రద, ప్రభాకరరెడ్డి గార్లకు స్థానం

పదిమంది స్టేట్ మంత్రులలో జి. రాజారామ్, భాట్టం, ఎం. ఆర్. శ్యామారావు, మునిస్వామి నియామకం

పాతమంత్రులలో తోటరామస్వామి, చొక్కారావు, ఎస్. సిద్ధారెడ్డి, రాజ్‌నరసింహలకు ఉద్వాసన



శ్రీ పి. వి. నరసింహారావు



శ్రీ బి. వి. సుబ్బారెడ్డి



శ్రీ కాకాని వెంకటరత్నం



శ్రీ హయగ్రీవాచారి

శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 20—

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పి.వి. నరసింహారావు నాయకత్వాన 29 మంది సభ్యులు గల కొత్త మంత్రివర్గం నేటి మధ్యాహ్నం రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేసింది.

ఈ మంత్రివర్గంలో 19 మంది క్యాబినెట్ మంత్రులు కాగా, పదిమంది స్టేట్ మంత్రులు క్యాబినెట్ మంత్రులలో తొమ్మిది మంది—శ్రీయుతులు టి. హయగ్రీవాచారి, జె. వెంగళరావు, సాగి సూర్యనారాయణరాజు, లుకలాపు లక్ష్మణదాసు, పి. నరసారెడ్డి, టి. అంజయ్య, మండలి వెంకట కృష్ణారావు, కె. ప్రభాకరరెడ్డి, శ్రీమతి భువనం జయప్రద కొత్తవారు కాగా, స్టేట్ మంత్రులలో నల్గురు శ్రీయుతులు జి. రాజారామ్, భాట్టం శ్రీరామమూర్తి, ఎం.ఆర్. శ్యామారావు, దామోదరం మునిస్వామి కొత్తవారు.

ఇటీవల ఎన్నికలలో ఓడిపోయిన నల్గురు కాక, మరిన ల్గురు పాత మంత్రులకు—శ్రీయుతులు తోట రామస్వామి, జె. చొక్కారావు, శ్రీ ఎస్. సిద్ధారెడ్డి, నా. రాజనరసింహ—ఈసారి స్థానం లభించలేదు.

కొత్త మంత్రులతో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయ్ నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు రాజభవన్ ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన ఎంపిరిలో ప్రమాణస్వీకారం చేయించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది ప్రజలు రాజభవన్‌కు వచ్చి ముఖ్యమంత్రిని, కొత్త మంత్రులను అభినందించారు. కొత్త మంత్రివర్గాన్ని అభినందించడానికి రాజభవన్‌లో సహా, వెలవలకూడా వేలాదిమందిగుమిగూడారు. మున్నెన్నడు ఎరుగనిరీతిలో మంత్రివర్గ ప్రమాణస్వీకారాన్ని తిలకించడానికి రావడం ప్రజలలో నూతన చైతన్యానికి నిదర్శనం.

ప్రమాణస్వీకారానికి 72 నిమిషాలు

ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయడానికి 72 నిమిషాలు పట్టింది.

ఆ తరువాత పోలీసు బ్యాండు దేశం జాతీయగీతం ఆలాపించారు.

శ్రీ రాజారామ్ మినహా మంత్రులందరూ దేవుని పేర ప్రమాణ స్వీకారం

శ్రీ జి. రాజారామ్ మినహా మంత్రులందరూ దేవుని పేర ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ రాజారామ్ రాజ్యాంగం పేర ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ సిహెచ్. వి. పి. మూర్తిరాజు, గతంలో వలెనే ఈసారి కూడా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, పలువురు మాజీ మంత్రులు, న్యాయమూర్తులు, శాసనసభ్యులు తిలకించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు దేవుని పేరిట ప్రమాణ స్వీకారంచేశారు.

మంత్రులు ఈ క్రింది విధంగా క్రమంలో ప్రమాణస్వీకారం చేశారు:

శ్రీయుతులు పి. వి. నరసింహారావు (ముఖ్యమంత్రి), బి. వి. సుబ్బారెడ్డి (ఉప ముఖ్యమంత్రి) కాకాని వెంకటరత్నం, టి. హయగ్రీవాచారి, ఇబ్రహీం అలీ అన్సారీ, జె. వెంగళరావు, అనగాని భగవంతరావు, వి. కృష్ణమూర్తినాయుడు, ఎం. మాణిక్‌రావు, బత్తిన సుబ్బారావు, సిహెచ్.వి.పి. మూర్తిరాజు, పి. బసిరెడ్డి, సాగి సూర్యనారాయణరాజు, లుకలాపు లక్ష్మణదాస్, పి. నరసారెడ్డి, టి. అంజయ్య, మండలి వెంకటకృష్ణారావు, శ్రీమతి బి. జయప్రద, శ్రీ కె. ప్రభాకరరెడ్డి (క్యాబినెట్).

స్టేట్ మంత్రులు: చల్లా సుబ్బారాయుడు, జి. రాజారామ్, పి. మహేంద్రనాథ్, కె. గోపాలనాయుడు, భాట్టం శ్రీరామమూర్తి, కె. భీమారావు, డాక్టర్ సిహెచ్. దేవానందరావు, ఎ. మదన్ మోహన్, ఎం.ఆర్. శ్యామారావు, దామోదరం మునిస్వామి.

ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రివర్గం పేర్ల జాబితా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20— ఆంధ్రప్రదేశ్‌లో 29 మంది మంత్రుల పేర్లు జాబితాను ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించారు. వీరిలో 19 మంది (ముఖ్యమంత్రితో సహా) క్యాబినెట్ మంత్రులు కాగా 10 మంది స్టేట్ మంత్రులు:

క్యాబినెట్ మంత్రులు

1. శ్రీ పి. వి. నరసింహారావు (ముఖ్యమంత్రి).
2. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి (ఉప ముఖ్యమంత్రి).
3. శ్రీ కాకాని వెంకటరత్నం.
4. శ్రీ టి. హయగ్రీవాచారి.
5. ఇబ్రహీం అలీ అన్సారీ.
6. శ్రీ జె. వెంగళరావు.
7. శ్రీ అనగాని భగవంతరావు.
8. శ్రీ వి.కృష్ణమూర్తినాయుడు.
9. శ్రీ ఎం. మాణిక్‌రావు.
10. శ్రీ బత్తిన సుబ్బారావు.
11. శ్రీ సిహెచ్.వి.పి. మూర్తిరాజు.
12. శ్రీ పి. బసిరెడ్డి.
13. శ్రీ సాగి సూర్యనారాయణరాజు.
14. శ్రీ లుకలాపు లక్ష్మణదాసు.
15. శ్రీ పి. నరసారెడ్డి.
16. శ్రీ టి. అంజయ్య.
17. శ్రీ మండలి వెంకట కృష్ణారావు.
18. శ్రీమతి భువనం జయప్రద.
19. శ్రీ కె. ప్రభాకరరెడ్డి.

స్టేట్ మంత్రులు

1. శ్రీ చల్లా సుబ్బారాయుడు.
2. శ్రీ జి. రాజారామ్.
3. శ్రీ పి మహేంద్రనాథ్
4. శ్రీ కె. గోపాల్‌నాయుడు.
5. శ్రీ భాట్టం శ్రీరామమూర్తి.
6. శ్రీ కె. భీమారావు.
7. డాక్టర్ సిహెచ్. దేవానంద రావు
8. శ్రీ ఎ. మదన్ మోహన్.
9. శ్రీ ఎం.ఆర్. శ్యామారావు.
10. శ్రీ దామోదరంముసుస్వామి.

మంత్రుల పేర్ల జాబితా గవర్నర్‌కు సమర్పణ

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన వెంటనే కొత్త మంత్రుల పేర్ల జాబితాను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయికి రాజభవన్‌లో సమర్పించి, ఆ తరువాత మంత్రుల పేర్లను ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చి విమానాశ్రయంలో గంటన్నరసేపు గడిపిన తరువాత సచివాలయ రాజభవన్‌కు వెళ్ళి ఉదయం పది గంటలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయిని కలుసుకొన్నారు.

కొత్త మంత్రుల జాబితాను గవర్నర్‌కు సమర్పించిన తరువాత ముఖ్యమంత్రి రాజభవన్ దగ్గర విలేకరులకు మంత్రుల పేర్లను ప్రకటించారు.

ముఖ్యమంత్రికాక కొత్త మంత్రివర్గంలో స్థానం లభించిన పాత మంత్రులు: శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, కాకాని వెంకటరత్నం, అనగాని భగవంతరావు, ఎం. మాణిక్‌రావు, బత్తిన సుబ్బారావు, సిహెచ్. వి. పి. మూర్తిరాజు, పి. బసిరెడ్డి, సాగి సూర్యనారాయణరాజు, లుకలాపు లక్ష్మణదాస్, పి. నరసారెడ్డి, టి. అంజయ్య, మండలి వెంకటకృష్ణారావు, శ్రీమతి జయప్రద, శ్రీ కె. ప్రభాకరరెడ్డి.

(మిగతా 2 వ పేజీలో



శ్రీ జలగం వెంగళరావు

శ్రీ అనగాని భగవంతరావు

శ్రీ ఎం. మాణిక్‌రావు

శ్రీ బత్తిన సుబ్బారావు

శ్రీ మూర్తిరాజు

శ్రీ పి. బసిరెడ్డి

శ్రీ లుకలాపు లక్ష్మణదాసు

శ్రీ మండలి వెంకట కృష్ణారావు
(స్టేట్ మంత్రుల పాలోలో రెండవ పేజీలో)

ఏ దేశానికీ, అది ఎంత పెద్దదైనా ఇండియా తలవంచబోదు

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ రాజ్యసభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టీకరణ

అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిని హుందాగా ఆమోదించాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 20—

ఏ దేశానికీ, అది ఎంత పెద దేశమైనా ఇండియా తలవంచబోదని, దేశసమైక్యతను పరిరక్షించుకుంటుందని, జాతీయ గౌరవాన్ని కాపాడుకుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిని హుందాగా అంగీకరించాలని ఆమె ప్రతిపక్షాలకు విజ్ఞప్తిచేశారు.

కొన్ని దేశాలు ఎల్లప్పుడూ మనతో స్నేహంగా వుండినప్పటికీ, మన మిత్రదేశాల జాబితాలో ఏ దేశాన్ని మినహాయించలేదని ఆమె అన్నారు.

"ప్రతిరోజు కొన్ని కొత్త అవకాశాలు రాగలవని ఆశిస్తున్నాము. అన్ని దేశాలతో మైత్రి సంబంధాలు పెంపొందించుకోవడానికి చొరవ తీసుకొన్నాము. మన సూచనలకు ఆ దేశాలనుంచి సుముఖమైన సమాధానం రాగలదని ఆశిస్తున్నాము" అని శ్రీమతి గాంధి చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధి 30 నిమిషాల పేపు ప్రసంగించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిని హుందాగా ఆమోదించాలని ఆమె ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

మార్క్సిస్టుల ప్రకటనపట్ల నిరసన

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని బహిష్కరించాలని మార్క్సిస్టులు చేస్తున్న ప్రకటనను ప్రధాని గర్హించారు.

సమ్మెలకు, లాకౌట్‌లకుస్వస్తి

పరిశ్రమలలో సమ్మెలకు, లాకౌట్లకు కొంతకాలం స్వస్తి చెప్పాలని రాష్ట్రపతి చేసిన విజ్ఞప్తిని గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ "ప్రస్తుత పరిస్థితులలో సమ్మెలు, లాకౌట్లు ఫలితంగా ఉత్పత్తికి అంతరాయం కలిగితే చరిత్ర మనలను క్షమించదు. ఇతరులపై ఆధారపడడం దేశ గౌరవానికే భంగకరం. అందువల్ల ఈ సమయంలో సమ్మెలకు, లాకౌట్లకు దిగడం మంచిదికాదు" అని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

జాతీయకరణ

జాతీయకరణను గురించి ప్రస్తావిస్తూ ఆర్థిక వ్యవస్థ అదుపుకు అవసరమని తాము ప్రతిపాదించిన పరిణామ తీర్మానాంపై జరిపిన చర్చలు లేదా ఒక పరిశ్రమ యూనిట్ ఓటింగ్‌లు జరగాలని పట్టుబడగా, పరిశ్రమ మాన్యం జాతీయ ప్రయోజనాలకు అటం కంగా వున్నదని భావించినప్పుడు ఆ పరిశ్రమను జాతీయం చేయగలమని ప్రధాని చెప్పారు. ప్రయివేట్ వ్యక్తుల చేతులలో సంపద కేంద్రీకరణ జరిగకుండా అరికట్టడానికి ప్రభుత్వం చేతులలో వున్న పెక్కు అయుధాలలో జాతీయకరణ ఒకటని ప్రధాని వివరించారు.

ప్రసంగం ప్రారంభంలో రాష్ట్రపతి ప్రసంగం పట్ల మార్క్సిస్టు సభ్యులు అగౌరవంగా ప్రవర్తించడాన్ని శ్రీమతి గాంధి తీవ్రంగా గర్హించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో మోసం జరిగినట్టు మార్క్సిస్టులు చేసిన ఆరోపణలను త్రోసిపుచ్చుతూ అట్టి ఆరోపణలు వున్న పక్షంలో న్యాయస్థానాల ద్వారా వాస్తవాలను తేల్చుకొనవచ్చునని అమె అన్నారు.

ఆర్థిక స్వరాజ్యం

రాష్ట్రపతి ప్రసంగంలో అత్యంత ప్రధానమైన "ఆర్థిక స్వరాజ్" అన్ని అంశాలను గురించి ప్రస్తావిస్తూ స్వయంసమృద్ధి అన్నది కేవలం నినాదం మాత్రమేకాదని, దాన్ని సాధించడానికి ప్రభుత్వం "విస్తృత కార్యక్రమం" రూపొందించినదని, దాన్ని దృఢ సంకల్పంతో అమలు జరపగలమని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టంచేశారు.

తీర్మానం ఆమోదం

ప్రధాని సమాధానం ముగిసిన తరువాత సభవారు పరిణామ లక్ష్యంటినీ త్రోసిపుచ్చి రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు తెలిపి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టూపేష్‌గుప్త, సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్.ఎం. గోరెలు తీర్మానంపై మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక స్వరాజ్యం సాధించడానికి ఎన్నో చర్యలు తీసుకోవలసి వున్నదని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వున్నదని పేర్కొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ శ్రీ రంగారెడ్డి

నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20—రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవికి ఈ రోజు మూడు నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడ్డాయి.

శాసన మండలి మాజీ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ టి. భూపతి, ప్రజాసమితి సభ్యురాలు

(మిగతా 3 వ పేజీలో

నాగాల్యాండ్ డిప్యూటీ స్పీకర్ తొలగింపు

కోహిమా, మార్చి 20— నాగాల్యాండ్ శాసనసభ నేడు డిప్యూటీ స్పీకర్ శ్రీ కె. వి. కెడిట్సూను తొలగిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 28 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 23 ఓట్లు వచ్చాయి.

రైతులకు శుభవార్త!

ప్రతి పంటపై వచ్చు క్రిమికీటకములను సమర్థవంతంగా అరికట్టుటకు యూనియన్ కార్బయిడ్ యిండియా లిమిటెడ్ వారి సెవిన్ 10 జాతము పొడి, సెవిన్ 50 WP మరియు సెవిమోల్ 40 LV మందులు కృష్ణాజిలాలో అన్ని గవర్నమెంటువారి డిపోలలో సబ్సిడీపై లభించుచున్నవి ఈ సబ్సిడీ సౌకర్యము ఈ నెల 29 వ తేదీవరకే గావున ప్రతి రైతులు త్వరపడి ఈ అవకాశమును సద్వినియోగపరచుకోవలసిందిగా కోరుచున్నాము.

కృష్ణా, ఖమ్మం జిల్లాలకు పంపిణీదారులు :

రామా స్ప్రేయర్స్,

మసీదు సందు, కెనాల్ రోడ్డు, విజయవాడ-1. ఫోన్ : 72336

1972 మార్చి 21 మంగళవారం
శ్రీ పరీదావినామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి
సప్తమీ: రా॥ 1_43 రోహిణి: మ॥ 11_13
వర్జ్యం: సా॥ 4_32 నుంచి 6_03 వరకు

• • •

1972 మార్చి 22 బుధవారం
శ్రీ పరీదావినామ సంవత్సర చైత్ర శుద్ధ అష్టమి
అష్టమీ: రా॥ 12_00 మృగశిర: ఉ॥ 10_01
వర్జ్యం: సా॥ 6_07 నుంచి 7_39 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

సంతోషమే కాని....

శ్రీ పి. వి. నరసింహారావు కొత్త మంత్రి వర్గాన్ని నిర్మించారు. సంతోషమే. అయితే, ఇంతమాత్రం చాలదు. కొత్త చరిత్రను కూడా నిర్మించాలి అప్పుడుగాని నిండు సంతోషం కలగదు, నిజమైన సంతోషం కలగదు.

శ్రీ నరసింహారావుకు సంక్రమించినట్టిది అతి ఘోర వారసత్వం. శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో శ్రీ నరసింహారావు కూడా ఒక సభ్యుడుగా వున్నా, అప్పటిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రాబల్యం కారణంగా, అప్పటిలో జరిగిన సమస్తానికి ప్రధాన బాధ్యత—దాదాపు పూర్తి బాధ్యత—ఆయనదే.

ప్రభుత్వంలో అవినీతి పెరగడం, అసమర్థత పెరగడం, అన్యాయం పెరగడం, వాటి ఫలితంగా రాష్ట్రంలో అశాంతి పెరగడం, అరాజకత్వం పెరగడం—ఇదే శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వపు వారసత్వం. దీన్ని తుడిచిపెటగలమేరకే శ్రీ నరసింహారావు నాయకత్వానికి సార్థక్యం, ఆయన మంత్రివర్గానికి చరితార్థత.

ఈ లక్ష్య సాధనకే ఆయన కృషి చేయగలరన్న సూచన కనబడుతున్నది. శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుచరులలో, ఆయన అంతేవాసులలో ఒక్కరికైనా కొత్త మంత్రివర్గంలో స్థానం లేకపోవడమే ఆ సూచనగా మేము భావిస్తున్నాము, రాష్ట్ర ప్రజలు కూడా ఇంతే భావించగలరు.

ఈ భావన తొందరపాటుతో కూడింది కాదని, ఇది లేనిపోని ఆశతో కూడినదైనా కాదని శ్రీ నరసింహారావు రుజువుచేయాలి. కిసినం అందుకోసం చిత్తశుద్ధితో కృషిచేయాలి. చిత్తశుద్ధితో జరిగిన కృషి విఫలమైనా, అది గౌరవప్రదమైన వైఫల్యం కాగలదు, కీర్తికరమైన వైఫల్యం కాగలదు.

ఎవరైనా ఎంతకాలంపాటు పదవిలో వున్నారనేది ముఖ్యం కాదు; ఆ పదవిని ప్రజా సేవకు, రాష్ట్రాభ్యున్నతికి, దేశక్షేమానికి ఎంత వరకు వినియోగించారన్నదే ముఖ్యం. శ్రీ బ్రహ్మానందరెడ్డిని మించి ముఖ్యమంత్రి పదవిని మన రాష్ట్రంలో దీర్ఘకాలం ఆక్రమించిన వారు లేరు. కాని, ఆ దీర్ఘకాల పదవి దీర్ఘకాలం వరకు మాయని మచ్చను తెచ్చుకొనడానికి మాత్రమే ఆయనకు తోడ్పడింది.

వ్యక్తిగతమైన విద్వేషంతోనో, మాత్సర్యంతోనో ఈ మాటలను మేము వ్రాయడం లేదు. ఆయన పదవిలో మరి లేరుగదా అని కూడా వాటిని మేము వ్రాయడంలేదు. ఆయన పదవిలో వుండగానే, ప్రబలుడై వుండగానే, ఆయన నాయకత్వం రాష్ట్రానికి అన్నివిధాల అనర్థదాయకమైనదని, అరిష్టదాయకమైనదని మేము పదే పదే వ్రాశాము. నిష్కర్షగా వ్రాశాము. ఇందుకు ఆయన మాపై కన్నెర్ర చేసినా, మాపై దెబ్బతీయడానికి అనేకవిధాల ప్రయత్నించినా, మేము భాతరు చేయలేదు. ఆయన పట్ల మా ప్రాతికూల్యానికి వ్యక్తిగతమైన కారణాలు ఎంతమాత్రం లేవు. రాజకీయ కారణాలున్నా, పరిమితంగా మాత్రమే; కాగా, మా ప్రాతికూల్యానికి మూలకారణాలు నైతిక సంబంధమైనట్టివే.

ప్రభుత్వంలో, ప్రజాజీవితంలో నైతికపు విలువలను దాదాపు పూజ్యంచేసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని ఒక పీడ కలగా కొత్త ముఖ్యమంత్రి చేయాలి, ఆయన కొత్త మంత్రివర్గ సభ్యులు చేయాలి. ఇది తేలికపని కాదు, ఒక్కనాటితో ఇది జరగదు. నైతికపు విలువలను ధ్వంసంచెయ్యడానికి కొన్ని నెలలే చాలు, కొన్ని వారాలైనా చాలు. వాటికి తిరిగి ప్రాణప్రతిష్ఠ చేయడానికి కొన్ని తరాలు పట్టినా పట్టవచ్చు. అయినా, అందుకు దీక్షగా ప్రయత్నించాలి, చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. ఇందుకు శ్రీ నరసింహారావు, ఆయన మంత్రి వర్గ సభ్యులు వెనుదీయరనే మేము ఆశిస్తున్నాము.

ఇంకొక మాట కూడా ఈ సందర్భంలో మేము చెప్పగోరుతున్నాము. శ్రీ నరసింహారావు బహు భాషా పండితులని, విజ్ఞానవంతులని ప్రతీతి. ఇదే సమయంలో ఆయన ప్రగతిని కాక, ఛాందసత్వాన్ని, భావిని కాక, గతాన్ని, సమతా సూత్రబద్ధమైన నవసంఘ నిర్మాణాన్ని కోరుతున్న శక్తులను కాక, వర్ణాశ్రమ ధర్మాలను తిరిగి నెలకొల్పడానికి తపనపడుతున్న ప్రతీపశక్తులను బలపరుస్తున్నారన్న నింద వినవస్తున్నది. ఈ నింద నిరాధారమైనదని ఆయన నిరూపించుకోవాలి. పాత శాస్త్రాలు, పాతవిశ్వాసాలు, పాత ఛాందసాలు—ఇవి ప్రాతిపదికలుగా కొత్త సమాజాన్ని, విశేషించి, సోషలిస్టు సమాజాన్ని నిర్మించలేమని ఆయన గుర్తించాలి. విశ్వాసాల యుగం వెళ్ళింది, వైజ్ఞానిక యుగం వచ్చింది; మంత్రాల యుగం వెళ్ళింది, యంత్రాలయుగం వచ్చింది. జీవితాంతంవరకు జవహర్లాల్ నెహ్రూ హెచ్చరిస్తూ వచ్చినట్టు, ఇప్పుడు మనకు కావలసింది "సైంటిఫిక్ స్పిరిట్". దీని కి ప్రోదిచేసినమేరకే ఒక జాతిగా మనకు ప్రగతి, ఒకదేశంగా మనకు భవిష్యత్తు. పోతే, చివరిమాటగా మేము చెప్పగోరుతున్నది: మేధావులు పుస్తక ప్రపంచం వెలుపల రాణించలేరన్న దురభిప్రాయం వున్నది. దాన్ని శ్రీ నరసింహారావు తొలగించాలి. త్వరిత నిర్ణయానికి, సక్రమ నిర్ణయానికి, త్వరితంగా, సక్రమంగా జరిపిన నిర్ణయాన్ని దక్షతతో అమలుపరచడానికి మేధావులు ఇతరులకు తీసిపోరని నిరూపించాలి. లేకపోతే, మేధావులవర్గాన్ని గురించిన ప్రస్తుత దురభిప్రాయం రూఢిపడగలదు.

శ్రీ రాజమల్లు

తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షునిగా తిరిగి ఎన్నిక

హైదరాబాద్, మార్చి 20— కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ కె రాజమల్లు రేపు తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికవుతారు.

నేటి మధ్యాహ్నానికి ఆయన నామినేషన్ ఒక్కటే దాఖలయ్యింది. నామినేషన్లకు నేడు ఆఖరు రోజు.

గత అక్టోబరులో తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ చొక్కారావు రాజీనామా చేసి మంత్రివర్గంలో చేరిన అనంతరం శ్రీ రాజమల్లు ఆ పదవిని స్వీకరించారు.

శ్రీ రాజమల్లు అదిలాబాద్ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

"ఇండియా, బంగ్లా శాంతి కృషికి దోహదకరం"

ఢాకా ఒప్పందంపై ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, మార్చి 20—

ఢాకాలో నిన్న సంతకాలు జరిగిన శాంతి ఒప్పందం, సంయుక్త ప్రకటన ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య శాంతి, సద్భావాలను, ఉభయ దేశాల ప్రజల సంక్షేమాన్ని సాధించడానికి మార్గదర్శకం కాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో ప్రకటించారు.

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై అమె లోకసభలో ఒక ప్రకటన చేస్తూ ఉభయదేశాలకు అనుకిదాయకమైన వివరాలలో ఒక విధానాన్ని అవలంబించాలన్న రెండు ప్రభుత్వాల దృఢసంకల్పం ఈ ఒప్పందంలో కలదని పేర్కొన్నారు.

రక్తార్జితోను, త్యాగాలతోను రెండు దేశాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలను ఈ ఒప్పందం పటిష్ఠం చేస్తున్నదని కూడా ఆ ప్రకటనలో ప్రధాని వివరించారు.

సంయుక్త ప్రకటన

వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి విషయాలలో రెండు దేశాల మధ్య గల సమన్వయం సహకారం ప్రాధాన్యాన్ని ఈ సంయుక్త ప్రకటన నొక్కి చెబుతున్నట్టు ప్రధాని పేర్కొన్నారు.

బ్రహ్మపుత్ర, మేఘ్న, గంగా నదీ జలాలను ఉభయ దేశాల ప్రజల ప్రయోజనాలకు వినియోగించుకొనాలని సంయుక్త ప్రకటనలో పేర్కొనడం జరిగిందని, ఇది చాల ప్రధానమైన అంశమని ప్రధాని పేర్కొన్నారు.

శాంతి ఒప్పందం, సంయుక్త ప్రకటన ప్రతులను సభవారికి సమర్పించారు.

రాజ్యసభలో ప్రకటన

ఈ ఒప్పందం, సంయుక్త ప్రకటన ప్రతులను రాజ్యసభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ సమర్పించారు.

శ్రీ భూపేష్‌గుప్తా హర్షం

ఈ ఒప్పందంపట్ల కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా హర్షం వెలిబుచ్చుతూ, ఈ ఒప్పందాన్ని పార్లమెంటు బర్మింతడం సముచితమని పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ప్రభుత్వం సంస్థాపన

శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ నాయకత్వాన 28 మందితో మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

కలకత్తా, మార్చి 20—

పశ్చిమ బెంగాల్‌లో శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ నాయకత్వాన 28 మందితోకూడిన కాంగ్రెసు మంత్రివర్గం నేడిక్కడ రాజ భవన్‌కు చెందిన సువిశాలమైన ఉద్యానంలో జరిగిన ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేసింది.

మొదటిసారిగా శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ చేత గవర్నర్ శ్రీ ఎ. ఎల్. డయాస్ ప్రమాణస్వీకారం చేయించారు. తర్వాత ఇతర మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

నూతన మంత్రివర్గం మూడు అంచెలతో కూడివుంది.

ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌లో భాగస్వామిగా వున్న కమ్యూనిస్టు పార్టి సహకారంతో రాయ్ మంత్రివర్గం అవతరించిన పరిణామం అరేళ్ళ విరామం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెసు పాలన తిరిగి అధికారాన్ని స్వీకరించింది.

శ్రీ రాయ్ అసెంబ్లీ సభ్యుడు కాదు. ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగవలెనంటే ఇప్పటినుంచి ఆరు నెలలోగా అసెంబ్లీకి ఎన్నికకావలసివుంటుంది.

రాష్ట్రంలో అయిదు సంవత్సరాలుగా కొనసాగుతున్న నివ్వలమైన మిశ్రమ ప్రభుత్వాల ప్రమాదం, రాజకీయ అస్థిరత తొలగిపోయినట్టు భావిస్తున్నారు.

నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి వివిధ దేశాల దౌత్యోద్యోగులు, హైకోర్టు న్యాయమూర్తులు, ఆరు విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు హాజరైనారు.

ఈ ఉత్సవానికి వేయిమంది దాకా అతిథులు వచ్చారు.

నూతన మంత్రివర్గంలో 16 మంది క్యాబినెట్ మంత్రులు, తొమ్మిదిమంది సహాయ మంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు వున్నారు.

బీహార్ మంత్రివర్గ విస్తరణ

పాట్నా, మార్చి 20— బీహార్‌లో శ్రీ కేదార్ పాండే నాయకత్వాన ఎనిమిది మందితో కూడిన కాంగ్రెసు మంత్రివర్గాన్ని నేడు విస్తరింపజేశారు.

నేడు కొత్తగా నల్గురు క్యాబినెట్ మంత్రులు, ఎనిమిదిమంది సహాయ మంత్రులు, నలుగురు ఉపమంత్రులు ఏయ మితులైనారు.

వీరు నేడు ప్రమాణ స్వీకారం చేయడంతో మంత్రుల సంఖ్య 27కు పెరిగింది. రాజభవన్‌లో నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో గవర్నర్ శ్రీ డి. కె. బరువా కొత్త మంత్రులచేత ప్రమాణస్వీకారం చేయించారు.

మంత్రులుగా ఏయమితులైన ఎనమండుగురు- క్యాబినెట్ మంత్రిగా ఒకరు, సహాయ మంత్రులుగా అయిదుగురు, ఉపమంత్రులుగా ఇద్దరు నేడు ప్రమాణస్వీకారం చేయుటకు పోయారు. వారు సకాలంలో రాజధానికి చేరుకోలేనందున ప్రమాణ స్వీకారం వాయిదావేసినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు. వారు రేపు తమ పదవీస్వీకారం చేయగలరని కూడా ఆయన చెప్పారు.

కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ ఎ. జి. గోనీ

జమ్మూ, మార్చి 20— జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా మాజీ ఆరోగ్యమంత్రి శ్రీ అబ్దుల్ గనీగోనీ నేడు ఎన్నికైనారు.

పదవ నాయకుడు పయ్యద్ మీర్‌కాశిం స్పీకర్‌పదవికి శ్రీ ఎ. జి. గోనీ పేరును ప్రతిపాదించగా, జనసంఘ్, జమియత్-ఇ-ఇస్లామీ, ఇండిపెండెంట్, కాంగ్రెసు సభ్యులు బలపరిచారు.

పయ్యద్ మీర్‌కాశిం స్పీకర్‌గా శ్రీ గోనీని ఎన్నుకున్నందుకు సభవారిని అభినందించారు.

ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించడంలో నూతన శాసనసభ సముచిత పాత్ర వహించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

అంతకుముందు సభవారు శ్రీ జి ఎం సాదిక్ మరణంపట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.

పయ్యద్ మీర్‌కాశిం తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ తన గౌరవ సంతాపాన్ని ప్రకటించారు. ఈ తీర్మానాన్ని జనసంఘం, ఇండిపెండెంట్ సభ్యులు బలపరచారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ మహమ్మదీ అయూబ్‌ఖాన్ మాజీ ముఖ్యమంత్రి పాటిక్ సుణాణాలను వ్రస్తుతించారు.

మణిపూర్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

ఇంఫాల్, మార్చి 20— యునైటెడ్ లెఫ్ట్‌నెస్ పార్టీ నాయకుడు శ్రీ మహమ్మద్ అలీ ముద్దీన్ నాయకత్వాన అయిదుగురు సభ్యులతో కూడిన మణిపూరీ మంత్రివర్గం నేటి ఉదయం ఇక్కడి రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేసింది. గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ మంత్రివర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

నేడు ప్రమాణస్వీకారం చేసిన ఇతర మంత్రులు వీరు: శ్రీ వై. వై. సింగ్, శ్రీ కె సి. సింగ్, శ్రీ వై. వైశా, శ్రీ ఎం. హమర్.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కె. సింగ్ సమేతంగా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులందరు మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారు.

విమాన ప్రమాదంలో 30 మంది దుర్మరణం

ఏథెన్స్, మార్చి 20— ఈ జిప్సియన్లు నడుపుతున్న ఒక యుగోస్లావ్ విమానం నిన్న రాత్రి కూలిపోగా దాంట్లో వున్న మొత్తం 30 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన ఏథెన్స్‌లో జరిగింది.

మైసూరులో రాష్ట్రపతిపాలన రద్దు

ముగ్గురు సభ్యులతో కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారం

బెంగుళూరు, మార్చి 20— మైసూరులో శ్రీ డి. దేవరాజ్ ఉర్స్ నాయకత్వాన ముగ్గురు సభ్యులతో కూడిన కాంగ్రెసు మంత్రివర్గం నేడిక్కడ ప్రమాణ స్వీకారం చేసింది.

దీనితో రాష్ట్రంలో 345 రోజులుగా అమలులో వున్న రాష్ట్రపతి పాలన సమాప్తమైంది.

గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేటి మధ్యాహ్నం 2.45 గంటలకు రాజభవన్‌లో జరిగిన ఉత్సవంలో నూతన మంత్రివర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మిగిలిన ఇద్దరు మంత్రులు వీరు: శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప, శ్రీ కె హెచ్. పాటిల్. వీరు వరుసగా పెరియపట్నా (మైసూరు), గదగ్ (ధార్వార్) నియోజక వర్గాలనుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

శ్రీ చెన్నబసప్ప ఒక దశాబ్దం క్రితం అధికారంలోవున్న జెడి మంత్రివర్గంలో హోం, పబ్లిక్ వర్క్సు మంత్రిగా వున్నారు.

శ్రీ పాటిల్ ప్రసిద్ధ సహకారవాది, పత్రికా రచయిత.

శ్రీ ఉర్స్ రెండు తరగతులుగా వుండే మంత్రివర్గంలో స్థానాన్ని పొందగలవారి భావితకు పారి అధిష్ఠానవర్గం అమోదాన్ని పొందడానికి నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్లారు.

మిగిలిన మంత్రుల పేర్లను మార్చి 22వ తేదీన ప్రకటించగలరని భావిస్తున్నారు.

రాష్ట్రపతి పాలన రద్దు

మైసూరులో రాష్ట్రపతి పాలన ఉపసంహరించుకొంటూ నేడు ఉత్తరువు జారీచేశారు. 1971 మార్చి 27వ తేదీన రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీచేసిన ఉత్తరువును రద్దు చేస్తూ ప్రెసిడెంట్ శ్రీ గిరి నేడు ప్రకటన చేశారు.

నూతన మంత్రివర్గం

(1 వ పేజీ తరువాయి)

కె. గోపాలనాయుడు, కె. భీమారావు, ఎ. మదన్ మోహన్, డాక్టర్ సిహెచ్. దేవానందరావు.

మంత్రులలో దాదాపుమంది బడహీనవర్గాలకు చెందినవారు. వీరిలో వెనుకబడిన తరగతులవారు ఎడుగురు కాగా, నల్గురు హరిజనులు, ఒక గిరిజనుడు, ఒక ముస్లిం, ఒక మహిళ.

కొత్త మంత్రివర్గంలో శ్రీ నరసింహారావు పాత మంత్రివర్గం కంటె నల్గురు సభ్యులు ఎక్కువ వున్నారు. శ్రీ నరసింహారావు మొదటి మంత్రివర్గంలో 25 మంది సభ్యులు వుండేవారు. వారిలో ఒకరైన శ్రీ అచ్యుతరెడ్డి కొద్ది నెలల క్రితం మరణించారు.

నల్గురికి ఉద్వాసన

మిగిలిన 24 మంది మంత్రులలో నల్గురు ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓడిపోగా మరి నల్గురికి ఉద్వాసన చెప్పారు.

ఈసారి మంత్రివర్గంలోకి తీసుకొనని వారి పేర్లు శ్రీయుతులు తోట రామస్వామి, జె. చొక్కారావు, ఎస్. సిద్దారెడ్డి, పి. రాజనరసింహ.

ముఖ్యమంత్రితోసహా కొత్త మంత్రివర్గంలో 28 మందిలో 15 మంది పూర్వపు మంత్రివర్గం సభ్యులు. వీరిలో తొమ్మిదిమంది క్యాబినెట్ మంత్రులు కాగా, ఆరుగురు స్టేట్ మంత్రులు.

కొత్తగా 13 మందికి స్థానం

ప్రస్తుత మంత్రివర్గంలో 13 మంది కొత్తవారు. అయితే, వీరిలో 11 మంది అసలు మంత్రి పదవికే కొత్తవారు కాగా, ఇద్దరు- శ్రీ జె. వెంగళరావు, శ్రీ పాగిపూర్య నారాయణరాజు- గత సెప్టెంబర్‌లో రాజీనామాచేసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం సభ్యులు.

కొత్త మంత్రులలో అయిదుగురు శాసనసభకు పోటీ లేకుండా ఎన్నికైనారు.

ఈసారి మంత్రివర్గంలో వెనుకబడిన తరగతులకు, బడహీన వర్గాలకు మైనారిటీలకు అధిక ప్రాతినిధ్యం ఇచ్చినట్టు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

మరొక ముస్లింకు అవకాశం

ఆంధ్రప్రాంతంనుంచి మరొక ముస్లింను మంత్రివర్గంలోకి తీసుకొనునట్లు ఆయన వెల్లడించారు.

కొత్త మంత్రివర్గంలో వెనుకబడిన జాతులవారు ఏడుగురు, హరిజనులు నలుగురు, ఒక ముస్లిం, ఒక గిరిజనుడు, ఒక క్రైస్తవుడు, ఒక మహిళ వున్నారు.

29 మంది మంత్రులలో నల్గురు మాత్రమే శాసనమండలి సభ్యులు.

ఈ మంత్రివర్గంలో పార్టీలోని అన్ని వర్గాలవారికి తగు ప్రాతినిధ్యం లభించిందని పార్టీలో వివిధ వర్గాలవారు హర్షం వెలిబుచ్చుతున్నారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో వివిధ వర్గాలవారికి ప్రాతినిధ్యం లభించింది.

మూడు జిల్లాలకు ప్రాతినిధ్యం లేని స్థితి

మొత్తం మీద మూడు జిల్లాలకు నెల్లూరు, ఒంగోలు, నల్గొండ - మంత్రివర్గంలో అసలు ప్రాతినిధ్యం లేదు. ఇది ఆ మూడు జిల్లాల శాసనసభ్యులకు అసంతృప్తి కలుగజేసింది.

జిల్లాకు ఇద్దరు చొప్పున ఎనిమిది జిల్లాలకు ప్రాతినిధ్యం కాగా, పది జిల్లాలలో మాత్రం జిల్లాకు ఒక్కొక్కరు చొప్పున వున్నారు. హైదరాబాద్ జిల్లాకు మాత్రం ఇద్దరికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభించింది.

మరొక మంత్రి శ్రీ సిహెచ్. దేవానందరావు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నామినేటెడ్ సభ్యుడు.

పాత మంత్రివర్గంలో అయిదు జిల్లాలకు ఎట్టి ప్రాతినిధ్యం లేదు.

కొత్త మంత్రివర్గంలో ప్రత్యేకంగా కాని, పరోక్షంగా కాని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సన్నిహితులవారు లేకపోవడం ఒక విశేషం.

లండన్, మార్చి 20 — విద్యుదీకరణ వంటి అంతర్జాతీయ సమస్యలలో చైనా పాలనపట్ల అత్యవసరమని బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ మొన్నరాత్రి ఇక్కడ చెప్పారు.

వార్తలలోని వ్యక్తి

జ్ఞాని జైల్‌సింగ్

పంజాబ్ కొత్త ముఖ్యమంత్రి జ్ఞాని జైల్‌సింగ్ చిన్న తనంలో అనేక ఉద్యమాలలో పాల్గొని క్రమక్రమంగా ఉన్నతస్థాయికి చేరుకొన్న వ్యక్తిగాని అకస్మికంగా ఈ ఎదకి రాలేదు.

శ్రీ జైల్‌సింగ్ ఫూలువు పరీద్‌కోట సంస్థానంలో 55 ఎళ్ళ క్రితం ఒక సామాన్య రైతుకుటుంబంలో జన్మించాడు. 20 సంవత్సరాల వయస్సులోనే ఆయన పరీద్‌కోటలో

రాజా పాలనకు అంతమొందించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంతో కృషిచేస్తున్న నేషనల్ ప్రజా మండల్‌లో చేరాడు.

మహారాజాకు వ్యతిరేక ప్రచారం చేసినందుకు రాజ దిక్కార నేరం కింద ఆయనను జైలులో వుంచారు. 1938 నుంచి 43 వరకు జైలులో గడిపిన తరువాత అజ్ఞాతవాసానికి వెళ్ళి మహారాజాని పదవీచ్యుతుడ్ని చేయడానికి కృషిచేశారు. 1948 లో మహారాజాకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. తిరుగుబాటుద్వారా స్వేచ్ఛపరియట్ స్థాపించేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు కాని, పైవికులు దాన్ని అయిదుగంటలలో అణచివేశారు. తిరుగుబాటుద్వారా సంపాదించిన జైళ్ళలో వేశారు.

పరీద్‌కోట అప్పుడు కొత్తగా ఆవిర్భవించిన పెప్సూ రాష్ట్రంలో చేరడంతో ఆ ప్రభుత్వంలో శ్రీ జైల్‌సింగ్ రెవిన్యూ మంత్రిగా చేరారు.

1956లో జ్ఞాని జైల్‌సింగ్ రాజ్యసభకు ఎన్నికైనారు. ఆ తరువాత 1962 లో ప్రతాప్‌సింగ్ కైరన్ మంత్రివర్గంలో చేరారు. 1955, 1960లో ఆయన పెప్సూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పనిచేశారు.

1970 డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలలో జ్ఞాని జైల్‌సింగ్ పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో అకాలీదళ్, జనసంఘ్, మార్క్సిస్టులు బలపరచిన కాంగ్రెసు తిరుగుబాటుదారుని ఓడించి తిరిగి శాసనసభకు ఎన్నికైనారు. 1969 లో కాంగ్రెసు చీలినప్పుడు ఆయన ప్రధాని ఇందిరా గాంధిని బలపర్చారు. ఒక్క కాంగ్రెసు శాసనసభ్యుడు కూడా పాత కాంగ్రెసులో చేరకపోవడం పట్టుమైన ఆయన నాయకత్వానికి నిదర్శనం.

వచ్చే మే అయిదవ తేదీకి 56 సంవత్సరాలు పూర్తి కానున్న జ్ఞాని జైల్‌సింగ్‌కు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

సోవియెట్ నాయకులతో ప్రెసిడెంట్ భుట్టో చర్చలు

రావల్పిండికి కొంత "ఓదార్పు" కల్గించినట్టు పాక్ రేడియో వ్యాఖ్యలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 20 — ప్రెసిడెంట్ భుట్టో మాస్కోలో సోవియెట్ నాయకులతో జరిపిన చర్చలు రావల్పిండిలో ఓదార్పు కలిగించినట్లు ఆ చర్చల ఫలితాలపై పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యలనుబట్టి భావిస్తున్నారు.

మాస్కో చర్చల గురించి సంయుక్త ప్రకటన గురించి రేడియో చేసిన వ్యాఖ్యలలో భారత ఉపఖండంలో పాకిస్తాన్ ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపట్ల సంయుక్త ప్రకటన మౌనంగా వున్నదని రేడియో వ్యాఖ్యలలో పేర్కొన్నారు.

(సంయుక్త ప్రకటన పట్ల, మాస్కోలో భుట్టో చర్చల పట్ల పాకిస్తాన్ "కినుక"తో వున్నట్టు యు. పి. ఐ. వార్తా సంస్థ కరాచీ నుంచి తెలియజేస్తున్నది. యుద్ధానంతరం ఏర్పడిన సమస్యలను అధిగమించడానికి తోడ్పడగలమని బ్రిటన్ చేసిన హామీని పురస్కరించుకొని. ఇప్పుడు పాకిస్తాన్ బ్రిటన్ వైపు మొగ్గగలదని భావిస్తున్నట్టు యు. పి. ఐ. పేర్కొన్నది.)

భుట్టో రష్యా వెళ్ళినప్పుడు దారత ఉపఖండంలో శాంతి పునర్నిర్మాణానికి ఉద్దేశించిన అత్యంత ప్రధానమైన యాత్రగా పాకిస్తాన్ రేడియో వర్ణించింది. సోవియెట్ నాయకులతో భుట్టో చర్చలు పూర్తి అయిన తరువాత అవి "దాని ప్రమాణకరమైన" చర్చలు అని కూడా పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

మాస్కో ఏ పరిస్థితులలో భుట్టో వెళ్ళినదీ పరిగణనలోకి తీసుకుంటూ ఈ చర్చలు సంతృప్తికరంగా చెప్పినట్టు భావించవచ్చునని పాకిస్తాన్ రేడియో ప్రతినిధి సలాఉద్దీన్ అహమ్మద్ వ్యాఖ్యానించాడు.

సోవియెట్ నాయకులతో భుట్టో పదిరోజులకు పైగా చర్చలు జరపడాన్ని పరిశీలిస్తే, అది రెండుదేశాల మధ్య సంబంధాలు బలపడడానికి తోడ్పడగలదని భావించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

"న్యూస్ పాకిస్తాన్" సంపాదకుడు మోషిన్ అలీ ప్రస్తుత సంప్రదింపులపై రేడియోలో వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:

"గత డిసెంబర్ యుద్ధం తరువాత సోవియెట్ యూనియన్, పాకిస్తాన్‌ల మధ్య మొదటిసారిగా చర్చలు జరిగాయి. పాకిస్తాన్, సోవియెట్ యూనియన్‌ల మధ్య సంబంధాలు బలపడినందుకు సంబంధించిన ఈ చర్చలు అనుమతి ప్రాధాన్యం."

"ఉపఖండంలో మామూలు పరిస్థితి పునరుద్ధరణకు సంబంధించిన తక్షణ సమస్యలపై సంయుక్త ప్రకటన మౌనంగా వున్నదని అయిన అంగీకరించాయి. భుట్టో దృష్టిలో తక్షణ సమస్యలు యుద్ధ ఫలితాల మార్పిడి, సేనల ఉపసంహరణ, ఉపఖండంలో మామూలు పరిస్థితులు నెలకొనడానికి పాకిస్తాన్‌కు తోడ్పడాలని సోవియెట్ ప్రభుత్వం భావిస్తున్నట్టు ప్రధాన కొనసాగింపు చేసిన ప్రకటన పాకిస్తాన్‌కు ఉపశమనంగా వున్నట్టు ఆయన పేర్కొన్నారు.

కేరళ పాతకాంగ్రెసు కార్యవర్గ సమావేశం

త్రివేండ్రం, మార్చి 20 — కేరళ ప్రదేశ్ పాత కాంగ్రెస్ కార్యవర్గం జిల్లా శాఖల సంయుక్త సమావేశం ఇటీవల జరిగింది. వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థలలో రాయితీ ఇవ్వడం కొనసాగించాలని సమావేశం తన తీర్మానంలో కోరింది.

ఈ సౌకర్యాన్ని అర్హతగల వెనుకబడిన వారికి కూడ కల్గజేయాలని సమావేశం కోరింది. ప్రభుత్వ ఉద్యోగాలలో కొంత శాతం వీరికి కేటాయించాలని కోరింది.

సమావేశానికి కేరళ పాత కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ కరుణాకరన్ అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ కొత్త స్టేట్ మంత్రులు



శ్రీ చల్లా సుబ్బారాయుడు

శ్

వ్యవసాయ ఆదాయంపై ఒక కేపిధమైన పన్ను విధింపు

ప్రత్యక్షపు పన్నుల ఎగవేత నివారణకు అవసరమని వాంఛూ కమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 20—

పన్నుల రేట్లు అధికంగా వుండడమే వాటిని చెల్లించకుండా ఎగవేయడానికి ప్రధాన కారణంగా వున్నదన్న అభిప్రాయాన్ని ప్రత్యక్షపు పన్నుల విచారణ సంఘం వ్యక్తం చేసింది.

ఇతర రాబడులతో సమానంగా వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించాలని వాంఛూ కమిటీ సిఫారసు చేసింది.

ఈ సంఘం నివేదికను నేడు లోకసభకు సమర్పించారు.

పన్నుల రేట్లు అతిశాతంగా వున్నంత కాలం వాటి ఎగవేతను సంఘ విద్రోహ చర్య అనే విషయాన్ని ప్రజలకు నచ్చ చెప్పడం సాధ్యపడదన్న అభిప్రాయాన్ని ఈ కమిటీ వెల్లడించింది.

అధిక స్థాయిలోవున్న ఇప్పటి పన్నుల విధానం కొనసాగినంతకాలం ఆర్థికపరిస్థితిలో అదనపు వనర్లను సమీకరించడానికి ప్రభుత్వానికి బాలకక్కువ అవకాశాలు మాత్రమే వుండగలవని ఈ కమిటీ సూచించింది.

పర్దాన్షీతో సహా ఆదాయం పన్ను కనీస పరిమితి రేటును ప్రస్తుతం అమలులో వున్న 97.75 శాతంనుంచి 75 శాతానికి తగ్గించాలని కమిటీ సిఫారసు చేసింది.

క్రింది, మధ్యస్థాయిలలో కూడా పన్నుల రేట్లను తగ్గించాలని కమిటీ సూచించింది.

పన్నుల రేట్లలో తగ్గింపును ఒకే చర్య ద్వారా సాధించి, దానివల్ల తలెత్తగల పరిణామాలను అంతగా వేసుకొనగల స్థితిలో వుండాలని కమిటీ అభిప్రాయపడింది.

నిధి విధేయతను, లైసెన్సులను వీలైనంతవరకు తగ్గించాలని, రాజకీయ పక్షాలకు విరాళాలు ఇవ్వడాన్ని క్రమబద్ధంచేయాలని కమిటీ కోరింది.

పన్నుల ఎగవేత నిరోధక చర్యలు

గుప్త ధనాన్ని పట్టివేయడానికి పన్నుల ఎగవేతను నివారించడానికి ప్రత్యేక చర్యగా ఆస్తి వివరాలను విడిగా ప్రకటించాలన్న సాధారణమైన పథకాన్ని ప్రవేశపెట్టే సూచనను కమిటీ గట్టిగా వ్యతిరేకించింది.

బేరర్ బాండ్ స్కీము కూడా ఆస్తుల ప్రకటనకు సమర్థమైన ప్రత్యామ్నాయం కాజాలదని కమిటీ అభిప్రాయపడింది.

ఇండియాలో స్విస్ వద్దతి బ్యాంకి అకౌంట్లను ప్రవేశపెట్టి, ఫలితాలను పరిశీలించడానికి ప్రయత్నించడం కూడా వాంఛనీయం కాదని కమిటీ పేర్కొన్నది.

ప్రత్యక్షపు పన్నులు

ప్రత్యక్షపు పన్నుల వ్యవహారాలను సక్రమంగా, శీఘ్రంగా పరిష్కరించడానికి విడిగా ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని కమిటీ కోరింది.

వ్యవసాయ ఆదాయం

ప్రస్తుతం కేంద్రం పన్నుల పరిధిలో లేని వ్యవసాయ ఆదాయం గురుతరమైనదాన్ని పట్టివేయడానికి ఒకేశాసనకాలాన్ని కల్పిస్తున్నట్టు వాంఛూ కమిటీ సూచించింది.

ఇలా ఆదాయాలపై వున్నట్టుగా వ్యవసాయ ఆదాయంపైన కూడా ఒకే విధమైన పన్ను విధించాలని కమిటీ సూచించింది.

కేంద్ర ప్రభుత్వం విధించిన ప్రత్యక్షపు పన్ను ఎగవేతకుగల అవకాశాలను తొలగించడానికి ఇది అవసరమని కమిటీ సూచించింది.

పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అమలులో వున్న భూమి శిస్తును కూడా రద్దు చేస్తున్నాయని, వ్యవసాయ, వ్యవసాయేతర ఆదాయాలపై పన్నుల రేట్లలో పెద్ద వ్యత్యాసం కూడా వున్నట్టు కమిటీ తెలియజేసింది.

ఇండియా జాతీయ ఆదాయంలో దాదాపు సగం భాగం వ్యవసాయంనుంచి లభిస్తుండగా, పన్నుల రూపంలో దానినుంచి విధిస్తున్న రాబడి 113 కోట్లు మాత్రమేనని వ్యవసాయేతర రంగంనుంచి పన్నులద్వారా లభిస్తున్న ఆదాయం దానికి ఆరు రెట్లు మించి వున్నదని కమిటీ పేర్కొన్నది.

స్వయంపరిపాలనా దినోత్సవం

నిజామాబాద్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, మార్చి 20 — నిజామాబాద్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల శ్రీ జి. ఆర్. నరసయ్య ఆధ్వర్యంలో విద్యార్థినులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు.

పదవ తరగతి విద్యార్థిని కుమారి వ్రమీలా దేవి ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలను నిర్వహించింది.

శ్రీ కృష్ణమాచారి, ఇన్‌ఛార్జ్ డి. ఇ. వో, శ్రీ జి. సూర్యనారాయణ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ఇంకా అనేక మంది తలిదండ్రులు పాఠశాలను దర్శించి, తరగతులలో పాఠాలు బోధిస్తున్న బాలికల సామర్థ్యాన్ని పరిశీలించారు.

శ్రీమతి కె.ఎస్. పరోషనీదేవి, శ్రీమతి లీలాజోషి, శ్రీమతి కె. జెహాన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

హెడ్మాష్టరు శ్రీ డి.ఆర్. నరసయ్య విజేతలకు బహుమతులు అందజేశారు.

స్పీకర్ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

శ్రీమతి ఈశ్వరీబాయి నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు.

వీరిలో శ్రీ టూపతి, శ్రీమతి ఈశ్వరీబాయి తమ నామినేషన్లు ఉపసంహరించుకొన్నారు.

స్పీకర్ పదవికి ఎన్నిక రేపు ఉదయం జరగవలసివుంది.

శ్రీ పిడతల రంగారెడ్డి నామినేషన్ ఒక్కటి మాత్రమే స్పీకర్ పదవికి మిగిలి వుండిన శ్రీ రంగారెడ్డి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా రేపు ఎన్నిక అయ్యే అవకాశం ఏర్పడింది.

తాత్కాలిక స్పీకర్‌గా శ్రీ ఎం. ఆర్. అప్పారావు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20 — శాసనసభలో సీనియర్ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావును రాష్ట్ర గవర్నర్ నేడు తాత్కాలిక స్పీకర్‌గా నియమించారు.

ఆయన శాసనసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తారు. స్పీకర్ ఎన్నిక కూడా శ్రీ ఎం.ఆర్. అప్పారావు అధ్యక్షతన జరుగుతుంది.

సభ్యుల ప్రమాణ స్వీకారానికి శాసనసభ సమావేశం సాయంత్రం అయిదు గంటలకు జరుగుతుంది.

స్పీకర్ ఎన్నిక రేపు ఉదయం జరుగుతుంది.

హైదరాబాద్ ఆర్చి బిషప్ రెవరెండ్ అరులప్ప పదవీస్వీకారం

ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పదివేలమంది ప్రార్థనలు

హైదరాబాద్, మార్చి 20—నగర ఆర్చి బిషప్‌గా రెవరెండ్ సామినేని అరులప్ప నిన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం స్థానిక ఆల్ సెయింట్స్ పాఠశాల ఆవరణలో కనులపండుగగా ఉత్సవం జరిగింది.

హైదరాబాద్‌లో ముఖ్యమైన సెంట్ జోసెఫ్ ఆర్చిబిషప్ అరులప్పకు ఎం. జి. ఆర్. దాని స్వాగతం చెప్పారు. దాని క్రితం సంవత్సరం గత ఆర్చి బిషప్ రెవరెండ్ మార్కో గోవు మరణించిన అనంతరం మత సంబంధమైనవ్యవహారాలు చూసే బాధ్యత తీసుకున్నారు. సెంట్ జోసెఫ్ ఆర్చి శాఖలను కొత్త ఆర్చి బిషప్ స్వీకరించారు.

శాఖలు స్వీకరించిన వెంటనే ఆయనను చక్కగా అలంకరించిన వాహనంలో ఆల్ సైంట్స్ హైస్కూలు ఆవరణలోకి తీసుకు వెళ్లారు.

అక్కడ పదివేల మందితో ప్రార్థనలు దాదాపు గంటన్నర పేపు జరిగాయి.

ఆర్చి బిషప్‌కు డి. 20 000 ల వద్దను బహుకరించారు. ఉత్సవానికి రా. ౨ మంత్రి శాఖ మంత్రి డాక్టరు దేవానందరావు కూడా హాజరయ్యారు.

ఢాకాలో సుహ్రవర్దీ మైదాన్‌లో బ్రహ్మాండమైన బహిరంగ సభనుద్దేశించి ప్రసంగిస్తున్న భారత ప్రధాని శ్రీమతి గాంధి

రాష్ట్ర మంత్రుల జీవిత విశేషాలు

కొత్త మంత్రివర్గంలో ప్రముఖ స్వాతంత్ర్య యోధులు, సోషలిస్టులువున్నారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుశిక్షను అనుభవించారు. ఆయన కీ. శే. పుచ్చలపల్లి శ్రీ సుందరయ్య ప్రకాశంకు సహాధ్యాయిగా పనిచేశారు.

మచిలీపట్నంలోని నేషనల్ కళాశాలలో పట్టభద్రులైన అనంతరం ఆయన మద్రాసు న్యాయ కళాశాలలో 'లా' చదివారు. ప్రజా

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

సేవకునిగానే కాక, కర్నూలు జిల్లాలో ప్రముఖ న్యాయవాదిగా ఆయన పేరొందారు.

వ్యక్తిగత సత్యాగ్రహం కోసం గాంధీజీ పిలుపునందుకుని ఆయన 1941లో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

1932 నుంచి కాంగ్రెసు సభ్యత్వం కలిగి వున్న శ్రీ సుబ్బారెడ్డి, ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరిగా ఎన్నికయిన అనంతరం కాంగ్రెసుకు రాజీనామా చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి 1955 నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభ్యులు. 1962 లోను, మొన్నటి ఎన్నికలలోను ఆయన అసెంబ్లీకి పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

ఆయన 1903 లో జన్మించారు. గత మంత్రివర్గంలో కూడా ఆయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.

శ్రీ కాకాని వెంకటరత్నం

1910 సంవత్సరం ఆగస్టు మూడవ తేదీన జన్మించిన శ్రీ కాకాని వెంకటరత్నం పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా 1937 నుంచి మూడు సంవత్సరాలకాలం పనిచేశారు. మునగాల, లింగగిరి, పరగణాలలో జమీందారులకు వ్యతిరేకంగా శ్రీ కాకాని రైతు కూలీల ఉద్యమాలకు నాయకత్వం వహించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో శ్రీ కాకాని పాల్గొన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలోను, వెనుకటి మంత్రివర్గంలోను శ్రీ కాకాని మంత్రిగా వున్నారు.

శ్రీ ఇబ్రహీంఅలీ అన్సారీ

1917 జూన్ 10 వ తేదీన జన్మించిన శ్రీ అన్సారీ 1948 నుంచి కాంగ్రెసు సభ్యుడిగా వుంటున్నారు. మహబూబ్‌నగర్ పౌరవ్యవహారాలలో శ్రీ అన్సారీ చురుకుగా పాల్గొనేవారు. 1960 లో శ్రీ అన్సారీ ఉస్మానియా యూనివర్శిటీ సెనేటుకు ఎన్నికయ్యారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలోను, ఇంతకు ముందున్న మంత్రిమండలిలోను శ్రీ అన్సారీ మంత్రిగావున్నారు.

శ్రీ హయగ్రీవాచారి

ఎన్నుకు చురుకైన రాజకీయవాదిగా వ్యవహరించే శ్రీ టి. హయగ్రీవాచారి వరంగల్లు జిల్లాకు చెందినవారు. కిసాన్ పరిపాలనకు వ్యతిరేకంగా నడిచిన ప్రజా ఉద్యమాల కాలంలో శ్రీ హయగ్రీవాచారి పెక్కు పరిహద్దు శిబిరాలను నిర్వహించారు. ఈయన డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి సన్నిహిత సహచరుడు.

1967 జనరల్ ఎన్నికలవరకు శ్రీ హయగ్రీవాచారి తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులుగా వున్నారు. ప్రజాసమితి కాంగ్రెసులో విలీనం అయేవరకు శ్రీ హయగ్రీవాచారి ప్రజాసమితి ప్రధాన కార్యదర్శులలో ఒకరుగా వున్నారు.

కొత్త అసెంబ్లీ సభ్యుల ప్రమాణ స్వీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20 — రాష్ట్ర శాసనసభకు నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈ సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు.

శాసనసభకు నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావు మొదట ప్రమాణస్వీకారంచేయగా తరువాత వరసగా మంత్రివర్గ సభ్యులు, అక్షరక్రమంగా తక్కిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

శాఖాధిక సభాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమం జరిపించారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమం సాయంత్రం అయిదు గంటలకు ప్రారంభమై దాదాపు మూడు గంటలసేపు కొనసాగింది.

ఈ రోజున శ్రీయుతులు జితేంద్రరెడ్డి, పి రత్నసభాపతి తప్ప మిగతా సభ్యులందరు ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ జలగం వెంగళరావు

తెలంగాణా రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించి ప్రఖ్యాతి చెందిన శ్రీ జలగం వెంగళరావు 1921లో జన్మించారు.

పోలీసు చర్యకు ముందు, రజాకార్లకు వ్యతిరేకంగా శ్రీ వెంగళరావు అనేక దళాలను నిర్వహించారు.

ప్రధానంగా ప్రజా నాయకుడిగా గణుతికెక్కిన శ్రీ వెంగళరావు ఖమ్మం జిల్లా కాంగ్రెసు కమిటీకి పెక్కు సంవత్సరాలు అధ్యక్షుడిగా వున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో హోం శాఖను నిర్వహించిన శ్రీ వెంగళరావు ఒక ప్రత్యేకతను సృష్టించుకున్నారు. ప్రజలలోను, పోలీసు శాఖలోను మంచి అదిరాన్ని సంపాదించుకున్నారు.

శ్రీ అనగాని భగవంతరావు

1923 లో జన్మించిన శ్రీ భగవంతరావు న్యాయవాది వటం పుచ్చుకున్నారు. వెనుకబడిన తరగతులవారికి నాయకత్వం వహిస్తూ రాజకీయాలలో ప్రవేశించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి తొలి మంత్రివర్గంలో ఈయన సభ్యులు. శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కూడా శ్రీ భగవంతరావు మంత్రిగా పనిచేశారు.

గత మంత్రివర్గంలో ఈయన ఆర్థిక శాఖ మంత్రి.

శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు

శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఆగస్టు 16, 1922 లో జన్మించారు. శ్రీకాకుళం జిల్లాలోని వెనుకబడిన వర్గాలకు శ్రీ నాయుడు ప్రముఖ నాయకులు.

జిల్లాలో పెక్కు విద్యాసంస్థలు ఏర్పాటుకు ఈయన దాతృత్వం.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలోను, గత మంత్రివర్గంలోను ఈయన సభ్యులు.

సూర్యనారాయణ రాజు

శ్రీ పాగి సూర్యనారాయణరాజు 1903 వ సంవత్సరం నవంబరు 1 వ తేదీన జన్మించారు. బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో సభ్యులు. విశాఖపట్నం జిల్లాలో కాంగ్రెసు పార్టీలో దీర్ఘకాలంపాటు చురుకుగా పనిచేశారు.

ఆయన విశాఖపట్నం జిల్లా రాజాల కుటుంబానికి చెందినవారైనప్పటికీ ప్రజా ఉద్యమాలను ఎల్లప్పుడూ సమర్థిస్తూ వుండేవారు. పోషలిస్టు.

శ్రీ మాణిక్ రావు

శ్రీ ఎం. మాణిక్ రావు 1931వ సంవత్సరం సెప్టెంబరు 6 వ తేదీన జన్మించారు. ఆయన వెనుకబడిన తరగతుల కుటుంబానికి చెందినవారు. ఆయన ద్విభాషి, ఉత్సాహం కల వ్యక్తి. తెలంగాణ వ్యతిరేక పోరాటంలో పాల్గొనడం ద్వారా విద్యార్థి దశనుంచే ఆయన రాజకీయాలలో పాల్గొన్నారు.

కాందూరు నియోజకవర్గంనుంచి ఆయన ఈ ఎన్నికలలో పోటీలేకుండా ఎన్నికయ్యారు. రద్దు అయిన అసెంబ్లీలో కూడా ఆయన ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు.

శ్రీ బత్తిన సుబ్బారావు

ఇంతకుముందు మంత్రివర్గంలో కూడా సభ్యుడైన శ్రీ బత్తిన సుబ్బారావు నిరాడంబరుడు. ఆ ప్రాంతంలో పేదలను హరిజనులను సమీకరించారు. కిసాయితిగల కాంగ్రెస్ నాయకుడు. సహకారశాఖ మంత్రిగా ఆయన తన శక్తిని నిరూపించుకొన్నారు.

శ్రీ మూర్తిరాజు

లోగడ మంత్రివర్గంలో మార్కెటింగ్ శాఖ మంత్రిగా పనిచేసిన శ్రీ సి. హెచ్. బి.సి. మూర్తిరాజు సర్వోదయ నాయకుడుగా, దాన శీలిగా పేరుపొందారు. గత పలవై సంవత్సరాలుగా ఆంధ్ర రాజకీయ రంగంలో చురుకుగా పాల్గొంటున్నారు.

శ్రీ పి. బసిరెడ్డి

శ్రీ పి. బసిరెడ్డి 1907 జూలై 1 వ తేదీన జన్మించారు. గత 50 సంవత్సరాలుగా రాయలసీమ రాజకీయాలలో చురుకుగా పాల్గొన్నారు సామాజిక వ్యవస్థపట్ల విశిష్టమైన విమర్శనా దృష్టి కలవారు.

కడప జిల్లా పరిషత్ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు పని చేశారు. లోగడ మంత్రి వర్గంలో సభ్యులు.

శ్రీ లక్ష్మణదాసు

1930 దశకం ప్రారంభంలోనే స్వాతంత్ర్యయోధుడుగా పేరు సంపాదించుకొన్నారు. ఏ ఉద్యమంలో నైనా ముందుండేవారు, ఉత్తర ఆంధ్ర ప్రాంతంలో ప్రథమ శ్రేణికి చెందిన నాయకుడుగా పేరు పొందారు. అనేకసార్లు మంత్రి అవుతారని భావించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి, శ్రీకాకుళం జిల్లా పొందూరు నియోజకవర్గంనుంచి ఈ ఎన్నికలలో ఎన్నికయ్యారు.

శ్రీ నరసారెడ్డి

మాజీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి రాష్ట్ర సమైక్యతావాది. ప్రత్యేక తెలంగాణా ఆందోళన ఉధృతంగా జరుగుతున్న సమయంలో రాష్ట్ర సమైక్యత కోసం మేడుపువలె నిలబడ్డ వ్యక్తి. వెనుకబడిన జిల్లా అయిన ఆదిలాబాద్‌లో మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు. ఆయన విద్యార్థి దశనుంచి రాజకీయాలలో చురుకుగా పనిచేశారు.

తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఉపసంఘంలో పెక్కింటిలో సభ్యులుగా పని చేసిన శ్రీ నరసారెడ్డి తెలంగాణా సమస్యను ఉద్రేకంగా అధ్యయనం చేశారు.

శ్రీ జి. రాజారామ్

శ్రీ జి. రాజారామ్ 1923 జులై 25 వ తేదీన జన్మించారు. నైజాంకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజా కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొనడానికి ఆయన పోను గ్రాడ్యుయేట్ కోర్సు చదువుతూ మానివేశారు.

ఆయన ఎంప్లాయీస్ పోషలిస్టు తెలంగాణాలోని అభివృద్ధి నిరోధక, భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించిన కాంగ్రెసులో విలీనం కాకముందు తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

తెలంగాణా సోషలిస్టు పార్టీ నిర్మాతలలో ఒకరు. ఎ.ఐ.సి.సి. అధ్యక్షురాలుగా శ్రీమతి గాంధి ఇచ్చిన పిలుపు నందుకుని ఆయన 1958 లో కాంగ్రెసు పార్టీలో చేరారు. 1952 లో హైదరాబాద్ అసెంబ్లీలో శ్రీ రాజారామ్ ప్రతిపక్ష నాయకుడుగా పని చేశారు. శ్రీ మందుముల నరసింగరావు నాయకత్వాన పనిచేసిన ల్యాండ్ కమిషన్‌లో సభ్యుడుగా వున్నారు. తెలంగాణాలో అభివృద్ధికరమైన భూసంస్కరణలకు ఈ కమిషన్ దోహదాలు.

శ్రీ టి. అంజయ్య

మొదటినుంచి ప్రముఖ కార్మిక నాయకుడైన శ్రీ టి. అంజయ్య హైదరాబాద్ నగరంలో కార్మికులను సంఘటితపరచడంలో చురుకుగా పని చేశారు.

అనేక సంవత్సరాల నుంచి ఆయన శ్రీమతి ఇందిరాగాంధి అనుచరులు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి ఆయన అగ్రభాగంలో ఉన్నారు. ప్రజా సమితి కాంగ్రెసులో విలీనం అయిన తరువాత ఆయన తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులయ్యారు.

వెనుకబడిన తరగతికి చెందిన పేదవర్గం నుంచి వచ్చిన శ్రీ అంజయ్య నికార్సయితికి, నిరాడంబరతకు పేరుపొందారు.

శ్రీ కృష్ణారావు

కృష్ణాజిల్లా దివి తాలూకాలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన శ్రీ మంచికి వెంకట కృష్ణారావు చిన్నతనంనుంచి చురుకుగా రాజకీయాలలో పాల్గొన్నారు.

ప్రారంభంలో ఆయన శ్రీ నీలం సంజీవ రెడ్డి అనుచరుడుగా ఉండేవారు. పార్టీనాయకులమీదకంటే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి వారు. జిల్లాలో ఎల్లప్పుడూ స్వార్థపర అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన కార్యకర్త.

శ్రీమతి జయప్రద

శ్రీమతి భువనం జయప్రద లా గ్రాడ్యుయేట్ అంతరవర్గ వివాహం చేసుకొన్నారు. విద్యార్థి దశనుంచి సాంఘిక, రాజకీయ విషయాలపట్ల ఆసక్తి గలవారు.

కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ కార్యదర్శిగా శ్రీమతి జయప్రద పేరు సంపాదించుకొన్నారు. తెలంగాణాలో ప్రత్యేక రాష్ట్రవాదులు తీవ్రంగా ఆందోళన చేస్తున్న సమయంలో పార్టీలో సమైక్యతా వాదులను సమీకరించారు.

శ్రీ ప్రభాకర్ రెడ్డి

మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రీ ప్రభాకర్‌రెడ్డి తెలంగాణా రైతుల విముక్తి కోసం జరిపిన కృషిలో రాజకీయ జీవితం మలచుకొన్నారు. ఆయన వయస్సు 40 సంవత్సరాలు. రాష్ట్ర సమైక్యతావాది, తెలంగాణా జిల్లాలలో సమైక్యతా వాదులను సమీకరించడంలో కృషి చేశారు. పెద్ద రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండడంవల్ల తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాలకి ఎంత లాభమో ఆయన గ్రామస్థులకు వివరించారు.

పంజాబ్ మంత్రివర్గ సభ్యుల శాఖలు

చండీఘర్, మార్చి 19— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జ్ఞాని జైల్‌సింగ్ నేడు తన మంత్రివర్గ సహచరుల శాఖలను ప్రకటించారు.

హోమ్, రవాణా, పరిశ్రమల శాఖలతో సహా 15 శాఖలను ముఖ్యమంత్రి అటిపెట్టుకొన్నారు.

వ్యవసాయం: కెప్టెన్ రతన్‌సింగ్. ఆర్థిక, ఆరోగ్యశాఖలు: శ్రీ హన్స్‌రాజ్ శర్మ. ఇరిగేషన్: శ్రీ గుర్మైయిల్ సింగ్ రెవిన్యూ, విద్య శ్రీ ఉజ్రావ్‌సింగ్, ఆహారం శ్రీ గియాన్‌సింగ్ ఖాల్‌బందా.

హిమాచల్ ప్రదేశ్‌లో ఏడుగురు మంత్రుల ప్రమాణస్వీకారం

సిమ్లా, మార్చి 19— హిమాచల్ ప్రదేశ్‌లో నిలుగురు క్యాబినెట్ మంత్రులు, ముగ్గురు స్టేట్ మంత్రులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పార్మార్ గత 15 వ తేదీన ప్రమాణస్వీకారం చేశారు.

రాజభవన్‌లోని దర్బార్ హాలులో గవర్నర్ ఎస్. తత్వంత్ ఈ ఎనుగురు మంత్రులచే ప్రమాణస్వీకారం చేయించారు.

క్యాబినెట్ మంత్రులు: శ్రీ రామ్‌లాల్ చౌహాన్, శ్రీ దేశ్‌రాజ్ మహాజన్ (మాజీ స్పీకర్). శ్రీ లాల్‌చంద్ ప్రార్థి, డాక్టర్ పాలిగ్రామ్.

స్టేట్ మంత్రులు: శ్రీ హరి యాస్. శ్రీ మన్సారామ్, శ్రీమతి పరిణాక్మ.

శ్రీ రామ్‌లాల్ చౌహాన్, డాక్టర్ పాలిగ్రామ్ పాతమంత్రివర్గంలో కూడా సభ్యులు.

ప్రమాణ స్వీకారోత్సవానికి డాక్టర్ పార్మార్, హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ మంత్రులు, శాసన సభ్యులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వారి కుటుంబాలను సమీకరించడంలో కృషి చేశారు. పెద్ద రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండడంవల్ల తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాలకి ఎంత లాభమో ఆయన గ్రామస్థులకు వివరించారు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు

శ్రీ చల్లా సుబ్బారాయుడు 1914 లో జన్మించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన సీనియర్ లెజిస్లేటరు. గత సంవత్సరం అక్టోబరులో మంత్రి అయ్యారు.

శ్రీ మహేంద్రనాథ్

శ్రీ పి మహేంద్రనాథ్ వయస్సు 45 సంవత్సరాలు. తెలంగాణా ప్రాంతానికి చెందిన సీనియర్ లెజిస్లేటర్. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆయన హరిజనుల సంక్షేమం కోసం కృషిచేశారు. గత సంవత్సరం అక్టోబరులో మొదటిసారిగా మంత్రి అయ్యారు.

శ్రీ గోపాల్‌నాయుడు

శ్రీ కె. గోపాలనాయుడు చిత్తూరుజిల్లా సత్యవేడు తాలూకాకు చెందినవారు. ఆయన వయస్సు 57 సంవత్సరాలు. ఆయన 1947లో మొదటిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. గత సంవత్సరం అక్టోబరులో మంత్రి అయ్యారు.

శ్రీ మహేంద్రనాథ్

శ్రీ పి మహేంద్రనాథ్ న్యాయవాది వయస్సు 45 సంవత్సరాలు. తెలంగాణా ప్రాంతానికి చెందిన సీనియర్ లెజిస్లేటర్. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆయన హరిజనుల సంక్షేమం కోసం కృషిచేశారు. గత సంవత్సరం అక్టోబరులో మొదటిసారిగా మంత్రి అయ్యారు.

శ్రీ ఎ మదన్ మోహన్

శ్రీ ఎ. మదన్ మోహన్, శ్రీ కె. భీమారావు డాక్టర్ పి హెచ్ నారాయణరావు కూడా గత సంవత్సరం శ్రీ నరసింహారావు మంత్రివర్గంలో మొదటిసారిగా మంత్రులయ్యారు.

శ్రీ మదన్ మోహన్ తెలంగాణా ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో చురుకుగా పనిచేశారు 1969లో తెలంగాణా ఆందోళన ఉధృతంగా వున్న సమయంలో నిర్బంధంనుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. నిర్బంధం నియోజకవర్గం నుంచి ఆయన తిరిగి ఎన్నికయ్యారు.

శ్రీ కె. భీమారావు ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన జాతికి చెందినవారు. వయస్సు 38 సంవత్సరాలు. ఉస్మానియా విశ్వవిద్యాలయంనుంచి గ్రాడ్యుయేట్ పట్టా పుచ్చుకొన్నారు. 1962 నుంచి అసెంబ్లీ సభ్యులు.

డాక్టర్ దేవానందరావు క్రిస్టియన్ మతగురువు. శాసనమండలిలో నామినేటెడ్ సభ్యులు ఆయన వయస్సు 37 సంవత్సరాలు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు హైదరాబాద్ మాజీ మేయరు. శాసనమండలి సభ్యులు నగరంలో రెండు దశాబ్దాలుగా సంఘ సేవకుడుగా పేరుపొందారు.

శ్రీ దామోదరం మునుస్వామి కర్నూలు జిల్లాకు చెందిన గ్రాడ్యుయేట్ గత పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయారు. కాని ఈసారి కొయిలకుంట్ల నియోజకవర్గం నుంచి పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

ఇండియాపై మరల భుట్టో ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 20—

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నిన్న లాహోర్‌లో పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇండియాపై మరల తీవ్రమైన ఆరోపణలు చేశారు.

(భుట్టో ప్రసంగంలో కొన్ని భాగాలు నిన్న అందించాం. —ఎడిటర్.)

బహిరంగసభలో గందరగోళం

భుట్టో ప్రసంగం వినడానికి వచ్చిన ప్రజలలో త్రొక్కిసలాట కానవచ్చింది. గందరగోళం కనిపించింది.

భుట్టో ప్రసంగం ప్రారంభమైన మొదటి 45 నిమిషాలలో జనసమూహంలో రణగొణ ధ్వనులు వినిపించాయి. ఎంప్రశాంతంగా వుండవలసిందిగా భుట్టోచేసిన విజ్ఞప్తిని ప్రేక్షకులు పట్టించుకోలేదు.

"మీరు నేను చెప్పేది వినకపోతే నేనేమి చేసేది? యుద్ధ సైదీల సమస్య గురించి నేను చెప్పదలచింది ఇందిరకు, ముజిబుర్ రహమానుకు ఎలా చెప్పేది? అని ఆయన అన్నారు.

తన ప్రసంగాన్ని వినదలచుకోనివారు "వెళ్ళండి, వెనక్కి పొండి" అన్నారాయన.

సభకు మూడు లక్షల మంది ప్రజలు హాజరైనారు.

అయితే, బహిరంగ సభ నిర్వహణలు ప్రజలను పక్కదారి చేయడానికి ప్రయత్నించారు. లౌడ్ స్పీకర్లు సరిగా పనిచేయనందున గందరగోళం ఏర్పడినట్లు వేరే మైక్స్ ద్వారా పాల్గొన్న అధ్యక్షులు ప్రకటించారు.

ఒక దశలో భుట్టో మాట్లాడుతూ "ఒక విదేశ ప్రధాని (ఇందిరాగాంధి) ఢాకా వేద

మార్చి 26 వ తేదీన నిరసన దినం

కరోసిన్, ఎరువులపై అదనపు పన్నులకు వ్యతిరేకంగా జరపడానికి జనసంఘం నిర్ణయం

బీహార్, పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్టు శ్రీ బాజ్‌పాయ్ ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 19—

కిరసనాయిలు, ఎరువులు, సిగరెట్లు, విద్యుత్‌తో నడిచే పంపు సెట్లపై కేంద్ర బడ్జెట్‌లో విధించిన అదనపు పన్నులను ఉప సంహరించుకోవాలని కోరుతూ వచ్చే 26 వ తేదీన జనసంఘం "నిరసన దినం" జరపడానికి నిశ్చయించింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ నేడు విలేకరులతో మాట్లాడుతూ, పార్టి కార్యక్రమానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ప్రదర్శనలు, బహిరంగ సభలు ఏర్పాటుచేయనున్నట్లు అన్ని రాష్ట్ర పార్టీ శాఖలను కోరినట్లు చెప్పారు.

మరిఒక కాన్స్టిట్యూంట్ సమావేశం జరుగుతుండగా అవమానం దృష్ట్యా "కాన్స్టిట్యూంట్ సమావేశం వద్దు" అని ఏప్రిల్ 2 వ తేదీన తమ పార్టీ ప్రదర్శనలు జరుపుతుందనికూడా శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

బీహార్‌లో అన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకోడానికి చాలా పెద్ద ఎత్తున ప్రయత్నించాయని అధికారపార్టీ ప్రభుత్వ యంత్రాంగం సిద్ధముతో ఈ విషయంలో నాయకత్వం వహించిందని. జనసంఘంతోసహా అన్ని పార్టీలు ఆ పద్ధతి అనుసరించాయని ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో మెజారిటీ బియోజక వర్గాలలో ఓట్లను తొలగించారని, స్వేచ్ఛగా ఓటుచేయనీయ లేదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు. ఇక్కడ కూడా అన్ని రాజకీయ పార్టీలు ఈ పని చేశాయన్నారు.

ఎన్నికలలో పాల్గొనవలసిందిగా కావడానికి ఎన్నికలలో పోలీసులతో సహా ప్రభుత్వ యంత్రాంగాన్ని కాంగ్రెసు దుర్వినియోగం పరచడం కారణమని. ఇక్కడ జరుగుతున్న పార్టీ కార్యవర్గం సమావేశంలో అభిప్రాయ పడినట్లు ఆయన చెప్పారు.

ఎన్నికలలో ప్రతి పక్షాలు, ప్రత్యేకంగా జనసంఘం ఓడిపోవడానికి మరి ఒక కారణం జాతీయ సమస్యల మీదగున రాష్ట్ర స్థాయి సమస్యలు పూర్తిగా వదిలిపోవడమే నని శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

అయితే తమపార్టి తన పాత్రి హామీలు, ముస్లిమేతరులకు రిజర్వేషన్లు, ఇవి పేదలలో ప్రజలకు పంపాదించింది అయిన అన్నారు. అదే సమయంలో మామూలుగా పార్టికి వేసే ఓట్లు కొన్ని పోయాయని కూడా ఆయన చెప్పారు.

వ్యాలట్ సమానా పత్రంపై సంతకం గాని, వేలిముద్రగాని తీసుకోవే కొత్త పద్ధతిని ఉపసంహరించాలని తమ పార్టీ కోరుతుంది. ఈ పద్ధతిని పెద్దఎత్తున దుర్వినియోగం చేయడం జరిగిందని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

బెంగాల్‌లో ఏకపక్ష ప్రభుత్వం

శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 19. పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెసు ఏకపక్షంగానే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఏ ఇతర పార్టీతోను కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుచేసే లేదని ప్రధాని శ్రీమతి గాంధి నేడు స్పష్టంచేశారు.

ఢిల్లీ విమానాశ్రయం విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రధాని పై విధంగా చెప్పారు.

ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ అలయన్సు నాయకుడుగా కేంద్ర మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ ఎన్నిక కావడంలోంచే కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని అన్నమాట అని అడిగిన ప్రశ్నకు అటువంటి ప్రతిపాదన లేదని శ్రీమతి గాంధి అన్నారు.

పశ్చిమ బెంగాల్ మంత్రుల పేర్ల జాబితా గవర్నర్‌కు సమర్పణ

కలకత్తా, మార్చి 20— పశ్చిమబెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకుడు శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ మంత్రులపేర్ల జాబితాను నేటి రాత్రి గవర్నరు శ్రీ ఎ.ఎల్. దియాస్‌కు సమర్పించారు.

మొత్తం మంత్రులతో సహా 18 మంది క్యాబినెట్ మంత్రులు. తొమ్మిది మంది సహాయ మంత్రులు ముగ్గురు డిప్యూటి మంత్రులు ఉంటారు.

జి. వెంకటస్వామి మాస్కో పయనం

హైదరాబాదు, మార్చి 20— పార్లమెంటు సభ్యుడు, రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి 15వ ట్రేడ్ యూనియన్ల కాంగ్రెస్ సభలలో పాల్గొనడానికి నిన్న ఇక్కడి నుంచి మాస్కోకు వెళ్ళారు. ఆయన ఈ పర్యటనలో కొన్ని యూరప్ దేశాలు సందర్శించి అక్కడి కొనసాగే ట్రేడ్ యూనియన్ ఉద్యమాలను పరిశీలిస్తారు.

పాకిస్తాన్‌లో జీవిత భీమా జాతీయకరణ

న్యూఢిల్లీ, మార్చి 19— పాకిస్తాన్‌లో జీవిత భీమా వ్యాపారం జాతీయం చేస్తూ వెంటనే అమలులో పెడుతూ ప్రెసిడెంట్ భుట్టో నేడు ఉత్తర్వు జారీ చేశారు.

ఈ తర్వాత 39 పాకిస్తానీ, విదేశీ భీమా కంపెనీలకు వర్తించబడుతుందని రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

ప్రెసిడెంట్ భుట్టోకు జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 19— భారతదేశంపై తిరిగి పాకిస్తాన్ దాడిచేస్తే తగిన ప్రతిఫలం ముట్టజెప్పగలమని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు పాక్ ప్రెసిడెంట్ భుట్టోను హెచ్చరించారు.

ఇక్కడ పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ రక్షణ మంత్రి ఈ హెచ్చరిక చేశారు.

పాకిస్తాన్ ఏర్పడినప్పటినుంచి భారతితో స్నేహ, సహకారాల కోసం ఇండియా ప్రయత్నించినదని కాని, పాకిస్తాన్ తిరస్కరించిందని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ విముక్తి తరువాత, పశ్చిమ పాకిస్తాన్‌ను ఆక్రమించుకోవాలని ఇండియా ఉద్దేశించిందని అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ చప్పారు. గోబెల్స్ ప్రచారం వంటదని శ్రీ రామ్ వర్ణించారు.

ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగానికి తెలియజేసిన వాస్తవాలను శ్రీ నిక్సన్ అమోదించనందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

చైనా-అమెరికా సంయుక్త ప్రకటనను ప్రస్తావించి, భారతదేశం నుంచి కశ్మీర్‌ను ఏ దేశంగాని దేశాలుగాని విడదీయలేవని శ్రీ జగ్‌జీవన్ రామ్ ప్రకటించారు.

రక్షణమంత్రి నిన్న ఇక్కడకు వచ్చారు. పెరిఫెరి కార్యాలయ స్నాతకోత్సవాన్ని సంపేశారు. విద్యార్థులలో అశాంతికి కారణాలను తొలగించడంలో విశ్వవిద్యాలయాలు చాలా తక్కువగా కృషి చేస్తున్నాయని వించారు.

దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నదని ఆందోళనకలిగింది. నిరుద్యోగులైన ఇంజినీర్ల సంఖ్య 74 వేల వరకు ఉందని ఇది ఆందోళనకరమైనదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి న్యూఢిల్లీలో ప్రపంచ పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

"హౌస్ సర్జన్ల నెలసరి అలవెన్సు పెంచాలి"

ప్రభుత్వానికి ప్రదేశ్ సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం మార్చి 19—

ప్రస్తుతం ఇస్తున్న నెలవారి అలవెన్సును 150 నుంచి కనీసం 200 రూపాయలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ హౌస్ సర్జన్ల సంఘం నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర హౌస్ సర్జన్ల సంఘం ద్వితీయ వార్షికోత్సవం నేడిక్కడ జరిగింది. కేరళ వంటి ఇతర రాష్ట్రాలలో మాదిరిగా తమకు అలవెన్సు ఇవ్వాలని వారు కోరారు.

మెడికల్ గ్రాడ్యుయేట్స్‌లో నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు. అందుకు వైద్యకళాశాలలో విద్యాదు అను చేర్చుకోవడంపై ఆంక్షలు విధించాలని వారు కోరారు.

ఇక్కడ జరిగిన రాష్ట్ర హౌస్ సర్జన్ల సంఘం ద్వితీయ వార్షిక మహాసభలో ఆమోదించిన తీర్మానాలలో వైద్యవిద్యార్థులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను తొలగించడానికి హౌస్ సర్జన్ ఉద్యోగ నిర్వర్తి తులు మెడిసిన్ పూర్తి చేయడానికి తీసుకోవలసిన తర్వాత గురించి కొన్ని నిర్మాణాత్మకమైన మార్పులు చేయడం జరిగింది.

ఈ తీర్మానాలలో పేర్కొన్న వివరాలు అను వివరిస్తూ ఒక మెమొరాండాన్ని హౌస్ సర్జన్ల సంఘం తరపున ఒక ప్రతినిధివర్గం రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ డి. రామేంద్రరావుకు అందచేసింది.

అంతకుముందు ఇక్కడ జరిగిన రాష్ట్ర హౌస్ సర్జన్ల సంఘం ద్వితీయ వార్షిక మహాసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ డి. రామేంద్రరావు అధ్యక్షత వహిస్తూ, 1962 లో భారతదేశంపై చైనా దురాక్రమణ తర్వాత జరిగిన తర్వాత దేశంలోకి వైద్య కళాశాలల అభివృద్ధి సంఖ్యను బాగా పెంచడం జరిగిందని, వైద్యుల అవసరాన్ని దృష్టిలో పెటుకొని ఈ తర్వ తీసుకోవడం జరిగిందని అన్నారు.

ఇటీవలి కాలంలో జరిగిన వివిధ వైద్య మహాసభలు మెడికల్ కాలేజీల అభివృద్ధి సంఖ్యను క్రమక్రమంగా తగ్గించాలని నిర్ణయం చేశాయని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

వైద్య విద్య ఉద్యోగాలకోసం ఉద్దేశించబడలేదని దీనిలో కేవలం పాంచవడం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి వ్యక్తిత్వ స్వతంత్రంగా వైద్య వృత్తిని కొనసాగించుకోవడానికి అవకాశం వున్నదని డాక్టర్ రామేంద్రరావు తెలిపారు.

వైద్య పట్టభద్రులు తమ వ్యక్తిగతాలను పరిపాటి దూరప్రాంతాలకు వెళ్ళడానికి సిద్ధపడితే వారికి పెక్కుమంది ఉద్యోగ అవకాశాలు అందివస్తాయని ఆయన చెప్పారు. డిస్పెన్సరీ కాలం ను మెడికల్ రిపోర్టు (ఇండియన్) కొత్తగా లోను హర్యానా లాంటి రాష్ట్రాలలోను ఉద్యోగ ఖాళీలు వున్నట్లు ఆయన వస్తావించారు.

రాష్ట్రంలోని ఒక మెడికల్ కాలేజీని మెడికల్ రిపోర్టు ఇన్‌స్టిట్యూట్‌గా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఒకటి పరిశీలనలో వున్నట్లు డైరెక్టర్ డాక్టర్ రామేంద్రరావు పేర్కొన్నారు. హౌస్ సర్జన్లకు నెలవారీగా ఇస్తున్న అలవెన్సును పెంచడానికి యోచించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

సభలో రాష్ట్ర వైద్యశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు వేల మందికిపైగా వున్నారని వైద్య పట్టాల క్రింద ఏటా 1½ కోట్ల రూపాయల మొత్తాన్ని వెచ్చించడం జరుగుతున్నదని, మరో డాక్టరును ఉద్యోగంలో నియమించాలంటే ఆయన కోసం 50 వేల రూపాయల మొత్తాన్ని అదనపెట్టవలసివస్తుందని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొన్ని కొన్ని ఉద్యోగాలు ఖాళీగా వున్నాయని, వాటిలో చేరడానికి డాక్టర్లు ముందుకు రావడంలేదని శ్రీ కృష్ణస్వామి చెప్పారు.

వైద్య పరిశోధన కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ రాష్ట్రంలోని ఎం. బి. బి. ఎస్. డాక్టర్లు ముందుకు రావడంలేదని అన్నారు. సభలో డాక్టర్ నిజ్జాలేశ్వరరావు, డాక్టర్ కె. సూర్యనారాయణ మాట్లాడారు.

రాష్ట్ర హౌస్ సర్జన్ల సంఘం నూతన కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయారు: అధ్యక్షుడు: డాక్టర్ పి. ఆనంద్. కార్యదర్శులు: డాక్టర్ జయవదన, డాక్టర్ జ్వాలాప్రసాద్.

ఇండో చైనాలో యుద్ధం తీవ్రత

చైనా ప్రధాని చౌ-ఎన్-లై హెచ్చరిక

పీకింగ్, మార్చి 19— ఇండో చైనాలో యుద్ధాన్ని పొడిగిస్తున్నదని, తీవ్రతరం చేస్తున్నదని చైనా ప్రధాని చౌ-ఎన్-లై నేడు అమెరికాను హెచ్చరించారు. ఇండో చైనాను ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్నదని కూడా ఆయన ఆరోపించారు.

ప్రెసిడెంట్ నిక్సన్ చైనా సందర్శించిన తరువాత చౌ-ఎన్-లై బహిరంగ సభలో ప్రసంగించడం ఇదే మొదటి వ్యాయం.

యుద్ధం కొనసాగినంతకాలం, "దురాక్రమణయుద్ధం ఏ రూపం దరించినప్పటికీ మూడు ఇండో-చైనా దేశాలు ప్రజలకు మరిత సహాయం ఇవ్వడం చైనా మానుకొనే సమస్య లేదని ప్రధాని చౌ అన్నారు.

నవీనీయుతుడైన కంబోడియా నిస్సహకరోధం విహారానికి పీకింగ్‌కు వచ్చిన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఇచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ. "విప్లవశక్తులను అణచివేయడానికి కొన్ని అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నాయని" ప్రధాని చౌ విమర్శించారు.

మితవాద పార్టీలతో మార్క్సిస్టుల పొత్తు

దేశానికి ప్రమాదమని కేరళ కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

త్రివేండ్రం, మార్చి 19— "కాంగ్రెస్ పాలనలోనే ఎదుర్కొనే పేదలో మితవాద పార్టీలతో మార్క్సిస్టులు చేయుచు కలవడానికి సిద్ధంకావడం దేశానికి 'తీవ్ర ప్రమాద'మని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టి కార్యదర్శి శ్రీ ఎస్.ఇ. జాకోబ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఇందువల్ల ప్రజల దృష్టిని "గ్రాండ్ అలయన్స్"కు కొత్త జీవం పోయడమేనని ఆయన అన్నారు.

మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ ఇటీవల చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

శ్రీ సుకుమార్ సేన్ గుప్తా

త్రిపుర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకుడుగా ఎన్నిక

అగర్తలా, మార్చి 19— శ్రీ సుకుమార్ సేన్‌గుప్తా నేడు త్రిపుర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎ. ఐ. సి. సి. పరిశీలకుడుగా కేంద్ర మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ సమావేశానికి హాజరయ్యారు. 60 మంది సభ్యులు గల అసెంబ్లీలో కాంగ్రెసు 41 స్థానాలు సంపాదించుకుంది.

జంటనగరాలలో పంచదార, గోధుమ పరిస్థితిగతులు

జిల్లా కలెక్టరు ప్రకటన

హైదరాబాద్, మార్చి 21— ఉగాది పండుగకోసం జంటనగరాలలోను, విజయవాడలోను పంచదార, గోధుమలు లభ్యం కాలేదని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను వ్రస్తావిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి. లక్ష్మీరెడ్డి, ఈ నెల మొదటి వారంలో విజయవాడ తక్కెర ఫ్యాక్టరీ నుంచి హోల్‌సేల్ వర్తకులు పంచదార కోటాలను తరలించుకొనడంలో జాప్యం జరిగింది. ఎన్నికల పనికి అవసరమైనందున పంచదార రవాణాకు లారీలు లభ్యం కాలేదని తెలియజేశారు.

శ్రీ లక్ష్మీరెడి ఒక పత్రికా ప్రకటన చేస్తూ, తప్పుదోవ పరిస్థితులలో పంచదార రవాణాలో ఎర్పడ ఇబ్బంది. చౌకడిపోలకు పంచదార సరఫరాలో జాప్యానికి కారణమైంది. అయినా చౌకడిపోలకు అవసరమైన మొత్తంలో రిజర్వులో వుంచిన పంచదారను కేటాయించడం జరిగింది. ప్రస్తుతం సూపర్ బజార్లలోను, చౌకడిపోలవద్ద తగినంత పంచదార నిల్వలు వున్నాయని, తల ఒక్కింటికి నెలకు ½ కిలోగ్రాము చొప్పున ఈ పంచదారను విక్రయించడం జరుగుతున్నదని, గుర్తింపు కార్డులు లేని కుటుంబాలకు కూడా తక్కెర విక్రయించడం జరుగుతున్నదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంతవరకు 95 శాతం కుటుంబాల వారికి గుర్తింపు కార్డుల పంపిణీ జరిగిందని, మిగిలిన వారికి త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందని శ్రీ లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు.

జంటనగరాలలో ఫిబ్రవరి నెలకు 1 800 టన్నుల పంచదార కేటాయించగా ఈ నెల 2.800 టన్నుల పంచదారను కేటాయించిట్టు ఆయన తెలిపారు.

తూర్పు గోదావరి లేబర్ పార్టీ

ప్రత్తిపాడు కేంద్రంగా స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, మార్చి 20— ఆంధ్రప్రదేశ్ జనసమితిలో వని సంబంధాలపాటు ప్రతి పక్ష జనసమితుల్లోగా వున్న ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ జనసమితి అధ్యక్షులు శ్రీ ముద్రగడ వీరరాఘవరావు మొన్న ప్రత్తిపాడు బహిరంగసభలో ప్రసంగిస్తూ "తూర్పుగోదావరి జిల్లా లేబర్ పార్టు"ను నేడు కొత్తపట్టు ప్రకటించారు.

మాజీ 80 మంది గ్రామస్థులు నిత్య క్రామిక జీవుల సమస్యలే ఈ పార్టీ లక్ష్యమని ఆయన వివరించారు.

ఏలేశ్వరం పంచాయతీ సర్పంచ్ శ్రీ అలమండ పాండురంగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో శ్రీ వీరరాఘవరావు ప్రసంగిస్తూ రైతు పేదల, శ్రామికవర్గం తన ఎజెండాను వుంచుకోలేదు కాబట్టి ఎన్నికల్లో ఇంక పని అన్నారు.

ప్రత్తిపాడు ప్రధాన కేంద్రంగా గల లేబర్ పార్టీలో పాలు తుండా రూపాయిన్నర ఒక పాలు చెలిగి పద్యులుగా చేరి అన్ని రంగాలలో అభ్యుదయాన్ని పాదించుకోవలసినదిగా శ్రీ వీరరాఘవరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు కిరంపూడిలో జరిగిన పెద్ద బహిరంగ సభకు రామకృష్ణాపురం పంచాయతీ సర్పంచ్ శ్రీ దిడ్డిచిన దొయ్యి అధ్యక్షత వహించారు.

పాలంపేటలో రైతుదినోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్, మార్చి 20— పాలంపేట నిత్తిన క్షేత్రం రైతు దినోత్సవానికి వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం మొన్న ప్రారంభోత్సవం చేశారు.

రైతులను ఆహ్వానిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ మాధవరావు అధిక ఉత్పత్తిని సాధించడానికి ప్రభుత్వం అధిక దిగుబడినిచ్చే వంగడాలను తయారుచేయడంలో నిమగ్నమై వున్నదని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. ఈ ప్రత్యేక రకం వంగడాలను ఉపయోగించుకోవాలని కోరారు.

డాక్టర్ ఎస్. వి. ఎస్. శాస్త్రి అధిక దిగుబడి నిచ్చే మూడు రకాల వరి వంగడాలను గురించి వివరించారు.

హనుమకొండ బస్టాండ్ శ్రీ గోవిందరావు హనుమకొండ సమితి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ, అయిన ఇంజన్ల వల్లయిలను, తక్కిన వివరాలలోను రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ప్రసంగించారు. ఈ ఉత్సవానికి 500 మందికి పైగా వ్యవసాయదారులు హాజరయ్యారు.

"బస్సు" తగాదాలో ఇరువురికి గాయాలు

హైదరాబాద్, మార్చి 20— దేవతకు మేకపోతు బలిని ఎవర్లదాడు ఇవ్వాలి అన్న మీమాంసపై రెండు వర్గాల మధ్య జరిగిన పోట్లాటలో తుపాకి రవ్వల వల్ల ఇద్దరికి గాయాలు తగిలాయి, ఒక వందిరి పూర్తిగా దగ్ధమైపోయింది.

అనంతపురంజిల్లాలో ధర్మవరం తాలూకా ఉపయవల్లి గ్రామంలో గ్రామ దేవతకు మేకను బలి ఇవ్వడంలో వచ్చిన అభిప్రాయాలలో రెండు వర్గాల వారు మారణాయుధాలు వాడినట్టు తెలుస్తున్నది.

కర్నూలు జిల్లా తెలుగు రచయితల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 20— ఇటీవల ఇక్కడ జరిగిన కర్నూలుజిల్లా తెలుగు రచయితల సంఘ సమావేశంలో పోతుకూచి సాంబశివరావు (సికింద్రాబాదు) ప్రసంగిస్తూ, విమర్శ అనేది నిష్పక్షపాతంగా వుండాలని, దానిపై ఎవరిప్రభావం వుండరాదని అన్నారు. రచయితలు రచనా వ్యాసంగాలలో అనుసరించవలసిన పద్ధతులను ప్రస్తావించారు. సమావేశానికి జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు.

తొలుత శ్రీ హీరాలాల్ అతిథులకు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ జి. సాయిబాబా వందన సమర్పణ చేశారు.

శ్రీ పాలాది రామయ్య కృతజ్ఞతలు

కర్నూలు జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి శాసనసభకు పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థులను ఇలవరచి, పార్టికి పున విజయం సాధించి పెట్టినందుకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య జిల్లాలోని ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థుకు విజయం చేకూరడానికి అహర్నిశ కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు, కాంగ్రెస్ వాదులకు ఆయన అభినందనలు తెలిపారు.

గ్రామీణ అభివృద్ధి పథకాల కార్యక్రమం

గ్రామీణ అభివృద్ధి పథకాల కార్యక్రమం కమిటీ సభ్యుల సమావేశం రేపు కార్యక్రమం అమలు ద్వారా జరిగిన కృషిని పాదించిన ప్రగతిని సమీక్షించింది. సమావేశానికి కర్నూలుజిల్లా కలెక్టర్ శ్రీడి. అరోరాఅధ్యక్షత వహించారు. గ్రామీణ అభివృద్ధిపథకాల కార్యక్రమాన్ని అనావృష్టి లోన ప్రాంతాల పథకాల కార్యక్రమంగా పేరు మార్చడానికి సమావేశ సభ్యులు నిశ్చయించారు. ప్రజాకోరి సంఘం చేసినసూచన మేరకు ఈ విధంగా పేరు మార్చుచేయడం జరిగింది.

సమావేశంలో జరిగిన తర్కంలో రాష్ట్ర ప్లానింగ్ శాఖ అండర్ సెక్రటరి శ్రీ మద్దా రావు పాల్గొన్నారు. కర్నూలు ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ తంగస్వామి మాటాడుతూ గ్రామీణ పథకాల కార్యక్రమాలు క్రింద సుమారు 33 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేయడం. దాని వివిధ పథకాల కార్యక్రమం అమలుకు వినియోగించడం జరిగిందని అన్నారు. అలూరు తాలూకాలో నీటి కొరత ఎక్కువ గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి వసతి కల్పించడానికి తీసుకొన్నట్టు తర్కం గురించి ఆయన వివరించారు

ఏప్రిల్ 18 న మిజోరమ్ అసెంబ్లీ ఎన్నికలు

అన్ని స్థానాలకు కాంగ్రెసు పోటీ

న్యూఢిల్లీ, మార్చి 19— కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరామ్ అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం 30 స్థానాలకు కాంగ్రెసు పోటీ చేస్తుంది. అక్కడ ఒక లోకసభ స్థానానికి కూడా పోటీ చేస్తుంది.

పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఎ. ఐ. సి. సి. నేడిక్కడ విడుదల చేసింది.

మిజోరమ్‌లో ఎన్నికలు ఏప్రిల్ 18 వ తేదీన జరుగుతాయి.

ప్రస్తుతమంతరి నియోజకవర్గంలో పోటీ అభ్యర్థిగా దెంగ్‌ధూమా పోటీ చేస్తారు.

రాశిఫలం

21-3-1972 మంగళవారం,

1894 శక చైత్ర 1

రాహుకాలం పా॥ 3.0 నుంచి 4.30. యమగండం వ. 9.00 నుంచి 10.30, ఉ. 1.30 నుంచి 3.0 వరకు.

దు. వ. 8.24 నుంచి 9.12. దు. రాత్రి 10.48 నుంచి 11.36 గంటల వరకు.

పంచమి తిథి మృగశిర నక్షత్రం, దైనిక కార్యాలను సాగించడానికి ఉపకరిస్తుంది. పదమర తప్ప అన్ని దిశలకు ప్రయాణాలకు శుభం.

ఈనాడు జన్మించినవారు అధిక శ్రమకు ఓర్చేవారు, కాయకష్టం చేయగల వారు అవుతారు. వీరు అధికంగా కోపపడుతారు. అశాంతి వాడుగాను వుంటారు. నూతన పరిశోధనలకు కాస్త్రజ్ఞులకు అవకాశం సంపంగా ప్రముఖ స్థానం.

మేషరాశి: అప్పులు పెరుగుతాయి. కుటుంబ సమస్యలు ప్రాధాన్యత చూపుతాయి. సంతానానికి అనారోగ్యం. అధికారుల నిరాదరణ హెచ్చు.

వృషభం: సామాన్యదినం. దైనిక కార్యాలకు యత్నించవచ్చు. ప్రతి అంశంలోనూ మనశ్శాంతి తగ్గే లక్షణాలు.

మిథునం: అప్పులు పెరగడం, వివాదాలు వుండడం. మనశ్శాంతి తగ్గడం వుంటుంది. దైనిక కార్యాలను యత్నించవచ్చు. ఆరోగ్యం బాగుండదు.

కర్కాటకం: శుభప్రదమైన కాలం, కుటుంబ సుఖం, ధనదాయం, వృత్తి, ఉద్యోగాలలో ఆశించిన ఫలం.

సింహం: వృత్తి ఉద్యోగాలలో విఘాతం హెచ్చు. కుటుంబంలో విభేదాలు వచ్చి పరిస్థితులు ఇబ్బందులు కలిగిస్తాయి. ప్రయాణాలకు అనుకూలం. రంగం బాగున్నది. ఆస్తి సంబంధ తర్కాలు ఫలిస్తాయి.

కన్య: కుటుంబ సుఖం తక్కువ. ఆర్థిక సమస్యలను తర్చించరాదు. వృత్తి, ఉద్యోగాలలో చిక్కులు. ఆర్థిక బాధ్యతలు మనశ్శాంతిని చెడుస్తాయి.

తుల: వృత్తిలో ఆటంకాలు. ఆర్థిక చిక్కులు. ఆస్తి సంబంధి వివాదాలు. విద్యలకు అనారోగ్యం. దుర్వార్తలు మనస్సుకు ఆందోళన కలిగిస్తాయి.

వృశ్చికం: అశుభప్రదమైనకాలం. ఆరోగ్యం బాగుండదు. కుటుంబంలో శాంతి తక్కువ. ఆర్థిక చిక్కులు ఋణదాతల ఒత్తిడి. దైనిక కార్యాలు యత్నించవచ్చు.

ధనుస్సు: ధనలాభం. కుటుంబ సుఖం, కార్మిక వర్గిక సమస్యలను తర్చించవచ్చు. ప్రయాణాలు ఉత్తమ ఫలాన్నిస్తాయి.

మకరం: సామాన్య దినం. ఆర్థిక చిక్కులు. కుటుంబంలో అశాంతి వసలలో ఆటంకం వృత్తిలో సామాన్య యోగం.

కుంభం: కుటుంబంలో అశాంతి హెచ్చు. అప్పులు పెరుగుతాయి మనశ్శాంతి తగ్గుతుంది అధికారుల నిరాదరణ చూపుతారు. నూతన కార్యాలను ప్రారంభించడం అశుభం.

మీనం: స్థిరాస్తి వివాదాలను పరిష్కరించవచ్చు. వృత్తి ఉద్యోగాలలో విజయం, ప్రయాణాలు లాభదాయకం. మనశ్శాంతి వుంటుంది.

—చలాపాడు

నరసరావుపేట పురపాలక సంఘము ప్రకటన

నరసరావుపేట పురపాలక సంఘము వారిచే పురపాలక సంఘ కార్యాలయమునకు ముందుగ గల ఒక్క మ్యాప్‌పలో నూతనముగా కట్టబడిన 12 షాపు రూములలో నెం. 1, 3, 4, 8 నుండి 12 గల కొట్లను వేలువేయగా ది. 15-4-1972 నుండి 30-9-74 వరకు ఆక్రమించుకొనే హక్కును ది. 8-4-72 వ తేదీన పగలు 11 గంటల నుండి ముదివిసివర్ ఆఫీసులో బహిరంగముగా వేలమువేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు రూపాయలు 300-00 చెల్లించవలెను. వేలమునకు వచ్చిన వారుకు గుంటూరు జిల్లా గెజెట్టులో నరసరావుపేట ముదివిసిపాటి వారిచే ప్రకటించిన నోటిఫికేషన్‌లోని షరతులు ఈ పాటలకు కూడా వర్తించును.

(సం) వై. సుబ్రహ్మణ్యం,
ముదివిసిపల్ ఆఫీసు, కమీషనరు మరియు
18-3-1972. స్పెషల్ ఆఫీసరు.

కవుతరం గ్రామ పంచాయితీ టెండరు నోటీసు

1972-73 సంవత్సరానికి కృషాపీలా, గుడిబాడ తాలూకా కవుతరం గ్రామ పంచాయితీకి కావలసిన ఈ క్రింది లైటింగు సామానులు సప్లయిచేయుటకుగాను సీల్డు టెండరు ది. 30-3-72 వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు కవుతరం గ్రామ పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసికొనబడును. ప్రతి టెండర

షెడ్యూల్డ్ జాతులు, కులాలకు 55,420 గృహాల నిర్మాణం

ఇంటికి 1800 ఖర్చుచేయనున్నట్టు రెవిన్యూ బోర్డు సభ్యుడు భగవాన్‌దాస్ వెల్లడి

ఏలూరు, మార్చి 20—

ఒక్కొక్క ఇంటికి రు. 1,800 ల చొప్పున రాష్ట్రం మొత్తం మీద 55,420 గృహాలను గిరిజనులకు నిర్మించనున్నట్టు రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యులు, రాష్ట్ర గిరిజన కోపరేటివ్ హౌసింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎన్. భగవాన్‌దాస్ నిన్న ధర్మాజీగూడెంలో డాక్టర్ అంబేద్కర్ హౌసింగ్ కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

రాష్ట్రంలో ఈ విధమైన తర్యదు తీసుకోవడం ఇదే ప్రథమమని ఆయన అన్నారు. ఈ సౌకర్యాలను అనుభవిస్తున్న గిరిజనులు తమ ఆర్థికపరిస్థితులను పెంపొందించుకోవడానికి కొట్టు, పాడి పరిశ్రమలు, కూరగాయ తోటలను నెలకొల్పాలని ఆయన సలహా ఇచ్చారు. ఇందువల్ల ప్రభుత్వ రుణాలను తేలికగా చెల్లించడానికి వీలవుతుందని అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరావు అధ్యక్షత వహిస్తూ దెల్లా ప్రాంతంలో భూముల పేకరణ వ్యయం ఎక్కువగా వున్న దృష్ట్యా మరిన్ని రుణాల మంజూరు చేయాలని కోరారు. కాలనీలో సౌకర్యాభివృద్ధికయ్యే వ్యయంలో 90 శాతం ఇతర గ్రాంటులనుంచి ఇచ్చు చేయగలమని అన్నారు.

తొలుత చింతలపూడి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ అధికారులకు స్వాగతం చెబుతూ, ఎగువ ప్రాంతాలలో వుండేవారి కష్టం వారికందాలంటే సహకార సంఘాలను ఎంకోల్పవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి పున్నేశ్వరరావు కూడా ఉపన్యసించారు.

తరువాత ఏలూరులో శ్రీ భగవాన్‌దాస్ కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి రు. 43,980 ల విలువ జేసే అంబులెన్సు వ్యాన్‌ను బహూకరిస్తూ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, సంక్షేమనిధి కాతాకు జమచేసారు.

అయిదు సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని సరఫరాచేయవలసిన అవసరాన్ని గురించి ఆయన వక్కాణించారు.

జిల్లా వైద్య శాఖాధికారి డాక్టరు జి. నరసింహం ప్రసంగిస్తూ, జిల్లాలో వైద్య సౌకర్యాల నిమిత్తం తీసుకున్న చర్యలను వివరించారు. అంబులెన్సు వ్యాన్లు తణుకు, కాకినాడల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా సరఫరా చేయాలన్నట్టు తెలియజేశారు. జిల్లా సంక్షేమ కమిటీ సభ్యులు శ్రీ రంగారావు, జిల్లా కుటుంబ నియంత్రణ శాఖాధికారి డాక్టరు నాగభూషణం కూడా ప్రసంగించారు.

పేదలుకోయిన రెవిన్యూ బకాయిలను త్వరగా వసూలుచేయవలసిందిగా జిల్లాలోని రెవిన్యూ అధికారులకు శ్రీ భగవాన్‌దాస్ విజ్ఞప్తిచేశారు.

షెడ్యూలు కులాలు, జాతుల భవనాలకు ఇప్పటికి మంజూరుచేసిన రు. 6.70 లక్షలకు తోడు మరొక పది లక్షల రూపాయలు త్వరలో విడుదల చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.

గిరిజన పిల్లలకు లలితకళలలో శిక్షణ ఇచ్చే పథకాన్ని త్వరలో అమలుపరచనున్నట్టు ఆయన వివరించారు.

నాగారంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం

మరిపేడ, మార్చి 20— వరంగల్ జిల్లా మరిపేడ సమితికి చెందిన నాగారం గ్రామంలో విద్యుత్ సరఫరాకు శాసన సభ్యులు శ్రీ జె. జార్జ్ నరేడ్డి ప్రారంభోత్సవం చేశారు.

విద్యుత్ సౌకర్యాన్ని సరిగా వినియోగించుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవలసిందని శ్రీ జార్జ్ నరేడ్డి గ్రామస్థులకు సలహా ఇచ్చారు.

గ్రామ సర్పంచ్ వందన సమర్పణ చేశారు.

విజయవాడలో కీర్తిశేషుడు శ్రీ చలసాని వెంకటరత్నం భౌతికకాయం ఊరేగింపు

విజయవాడ-మద్రాసు రైలు మార్గం

విద్యుదీకరణ ప్రాజెక్టు కార్యాలయం విజయవాడలో నెలకొల్పాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 20— విజయవాడ, మద్రాసు రైలు మార్గంలో విద్యుదీకరణకు 53.7 కోట్లతో తలపెట్టిన ప్రాజెక్టు కార్యాలయం స్థానానికాలు పరిశీలించేందుకు విజయవాడ వచ్చిన రైల్వే విద్యుదీకరణ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎ. నందకోయి లార్, చీఫ్ ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ యస్. పద్మనాభన్, ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. శ్రీనివాసన్, చీఫ్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ శ్రీ యస్. గురుస్వామి ప్రభృతులను సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోట సుబ్రహ్మణ్యం మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ పోతిన చిన్నా, యస్. అగ్గారావు, దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం డివిజనల్ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. ఎస్. శాస్త్రి, శ్రీ యల్. పాంతీవరావు, శ్రీ యం. రామజోగారావు ప్రభృతులు కలుసుకొని విద్యుదీకరణ ప్రధాన కార్యాలయం విజయవాడలోనే వుండాలని, 7 నిముత్తరలో ఉద్యోగుల నియామకం జరగాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఏకీంద్రవాదానికు. వాల్తేరుకు అది కేంద్రంగా వుండగలదని తెలియచేశారు.

రైల్వే బోర్డుకు, రైల్వే మంత్రికి ప్రధాన మంత్రికి విద్యుదీకరణ కేంద్రాన్ని నెలకొల్పే విషయం తెలియచేయడానికు ఈనెల 30 వ తేదీన ప్రతినిధివర్గాన్ని పంపుటకు నిర్ణయించారు.

కుప్పుస్వామి కాలేజీ వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 20— జాగర్లమూడి కుప్పుస్వామి కళాశాల నాలుగవ వార్షికోత్సవం నేడిక్కడ కళాశాల ఆవరణలో వైభవంగా జరిగింది.

తొలుత డిగ్రీ ప్రదానోత్సవం ప్రిన్సిపాలు వై. రోశయ్య అధ్యక్షతన జరిగింది.

వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. అనంతం ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

శ్రీ రోశయ్య డిగ్రీప్రదానం చేశారు.

సభ జరిగిన వార్షికోత్సవ సభకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. గురుప్రసాదరావు అతిథులను పరిచయం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ రోశయ్య వార్షిక నివేదికను సమర్పించారు. కళాశాలకు సహాయం చేసినందుకు విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషనుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గత నాలుగు సంవత్సరాలలో కళాశాల చెందిన అభివృద్ధిని గురించి వివరించారు ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

గత సంవత్సరం జరిగిన కార్యక్రమాలను శ్రీ వి. ఎస్. కృష్ణ వివరించారు.

వి. ఎ. మూడవ సంవత్సరం విద్యార్థి శ్రీ ఎ దామోదరావుకు స్వర్ణపతకం, వి. యస్. సి. మూడవ సంవత్సరం విద్యార్థి శ్రీ అరి. మల్లికార్జునరావుకు రజత పతకం లభించాయి.

కళాశాల కమిటీ కార్యదర్శి డాక్టర్ ఎ పదారావరావు మాట్లాడుతూ. కళాశాలకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

ముఖ్య అతిథి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కొండయ్య మాట్లాడుతూ. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరమని, క్రమశిక్షణతో విద్య నభ్యసించాలని కోరారు. విద్యార్థులకు కర్తవ్యాన్ని బోధించారు.

డాక్టర్ వి. ఎస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

గుడివాడ : వి శ్రీం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. పద్మసుందరదేవి బహుమతులను వంచి పెట్టారు.

వుండిశ్శపల్లి, మార్చి 20— స్థానిక ప్రముఖులు శ్రీ వంకా సత్యనారాయణ శ్రీమతి వెంకాయమ్మ తృతీయ పుత్రిక సౌభాగ్యవతి సూర్యకుమారికి, చీరాలకు చెందిన ప్రముఖులు శ్రీ గుడివాడి సత్యనారాయణ ద్వితీయ పుత్రుడు చిరంజీవి బ్రహ్మగారి ఏకైక కన్యాదాతల వ్యవహారంలో రెండవ తేదీన వివాహ మహోత్సవం వైభవంగా జరిగినది. పెక్కుమంది పెద్దలు నవ వధూవరులను ఆశీర్వదించారు.

బహిష్కరణ వార్త పట్ల అమదాలవలస సర్పంచ్ ఆశ్చర్యం

తగిన సంజాయిషీ కోరుతూ ఇస్మాయిల్‌కు లేఖ

అమదాలవలస, మార్చి 20— తనను కాంగ్రెసు నుంచి అడు సంవత్సరాల పాటు బహిష్కరిస్తూ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ పత్రికలవారికి తెలియచేయడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ, అమదాలవలస పంచాయతీ సర్పంచ్, కెమికల్ ఇంజనీరు శ్రీ బి. నారాయణమూర్తి శ్రీ ఇస్మాయిల్‌కు లేఖ వ్రాశారు.

ఆ లేఖ పూర్తి పాఠం ఇదీ : "అమదాలవలస సర్పంచ్‌ను అయిన బి నారాయణమూర్తి అనే నన్ను కాంగ్రెసు సంస్థనుంచి అడు సంవత్సరాలపాటు బహిష్కరించినట్టు మీరు పత్రికలవారికి తెలియచేయడం చాలా విచారాన్నికలిగిస్తున్నది. పత్రికలలో అనిరంగా వస్తున్నదనే పేర్కొనడం, బాధ్యతాయుతమైన పొజిషనుగా, అధికారిగా, సంపంధించిన వ్యక్తిని దెబ్బతీసేదిగా వున్నది. నేను కాంగ్రెసు పార్టీలో సభ్యుడినికాను. నేనెప్పుడూ ఆ సంస్థలో సభ్యుడిగా వుండలేదు. ఇందిరాగాంధీ అకుంఠిత నాయకత్వంవల్ల, ఆమె విధానాల వల్ల నాకున్న విశ్వాసం నన్ను కాంగ్రెసు సంస్థలో చేరేట్టు చేయలేదు.

"వాస్తవ విషయాలు ఇలా వుండగా, నన్ను కాంగ్రెసు నుంచి తొలగించినట్టు మీరు ప్రకటించడం నా వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడానికి కావాలని చేసిన పనిగా నేను భావిస్తున్నాను. బహుశా మీరు ఇలా ప్రకటించడానికి ఎవో దుష్టశక్తులు దోహదం చేసి వుండవచ్చు.

"కాబట్టి, నేనెందుకు ఈ విషయంపై వ్యాఖ్యానంలో పడవుపునం దాదా వేయకూడదో మీనుంచి సంజాయిషీని కోరుతున్నాను.

"మీరు లోగడ చేసిన ప్రకటనను అండిస్తూ ప్రజలకు తెలిసే విధంగా మరొక సంజాయిషీ ప్రకటనను జారీ చేయాలి పక్షంలో, నేను ఈ విషయంలో ఇంకా ముందుకు వెళ్ళవలసుకున్నాను."

శ్రీ చలసాని భౌతిక కాయం ఊరేగింపు, అంత్యక్రియలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 20—ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ చలసాని వెంకటరత్నం మృతికి సానుభూతిగా నేడిక్కడ హర్తాళ్ జరిగింది.

యస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు. మునిసిపల్ హైస్కూల్సు, ఎలిమెంటరీ పాఠశాలలన్నిటినీ మూసివేశారు.

పాతపట్టణంలో సేట్ దాంకో పిల్చింది శ్రీ చలసాని మృతిని పురస్కరించుకొని ఆఫీసుకు హాజరు కాలేదు. అందువల్ల బ్యాంకి కార్యకలాపాలు స్తంభించిపోయాయి.

నేడు పట్టణంలో సిటీ బస్సులు, రిక్షాలు తిరగలేదు. సినిమా థియేటర్లను మూసివేశారు, కాళేశ్వరరావు మార్కెట్, తదితర వర్తక సంస్థలను మూసివేశారు.

కృష్ణలంకలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై శ్రీ చలసాని భౌతికకాయాన్ని వుంచారు. నిన్న రాత్రి నుంచి నేటి ఉదయం వరకు వేలాది స్త్రీ పురుషులు, బాల, బాలికలు బారులు తీరి తమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు.

నేటి ఉదయం సుమారు 10.30 గంటలకు శ్రీ చలసాని భౌతికకాయాన్ని ప్రత్యేకంగా అలంకరించిన లారీలో వుంచి ఊరేగిస్తూ అశ్మదికు అరమైలు దూరంలో వున్న శ్మశాన వాటికకు తీసుకువెళ్ళారు.

అంతిమ యాత్రలో సుమారు 30 వేల మంది పాల్గొన్నారు. కృష్ణలంక రోడ్డు యావత్తూ కిట కిటలాడి పోయింది. ట్రాఫిక్ ఒక గంటసేపు బంద్ అయింది. ఊరేగింపు శ్మశాన వాటికకు చేరడానికి సుమారు గంటసేపు పట్టింది.

శ్రీ చలసాని వెంకట రత్నం కుమారుడు శ్రీ విజయ కుమార్ చితికి అగ్ని సంస్కారం చేశాడు.

శ్మశాన వాటికలో జరిగిన సంతాప సభకు శ్రీ తమ్మిన పోరాజు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, లెజిస్లేటరీ గ్రూపు నాయకుడు శ్రీ పి. వి. కృష్ణారావు, శ్రీ దాసరి నాగభూషణం, శ్రీ కొట్రగుంట నారాయణరావు ప్రభృతులు చలసాని జీవితవిశేషాలను వివరించారు. అనంతరం సానుభూతి తీర్మానాన్ని ఆమోదించారు.

పోలీసు అధికారుల కథనం

శ్రీ చలసాని వెంకటరత్నం అదివారం ఉదయం ఐదు దాటి కంట్రోల్ రూము ప్రక్కనేవున్న విజయను లాడిపివచ్చి, యజమానిని నిద్రపుంచలేపి. తమను కొంత మంది వెంబడిస్తున్నట్టు అనుమానంగా వున్నదని, ఆ చుట్టుప్రక్కలకువెళ్ళి చూసిరావలసిందిగా కోరినట్టు పోలీసు అధికారులు తెలియచేశారు.

లాడ్జి యజమాని ఆ చుట్టు ప్రక్కలకు వెళ్ళి తిరిగి వచ్చేలోపుగా శ్రీ వెంకటరత్నం లిఫ్టుమీద కృష్ణలంకకు బయలుదేరినట్టు తెలియవచ్చింది.

లాడ్జి యజమాని బయటకు వెళ్ళి చూసిన సమయంలో ముగ్గురు వ్యక్తులు అందరు లాకులు వైపుగా పరిగెత్తుకొని వెళ్ళడం జరిగిందని ఈ విషయాన్ని చెప్పడానికి లాడ్జి వద్దకు రాగా అక్కడ శ్రీ చలసాని కనిపించక పోవడంతో అక్కడే వున్న కానిస్టేబుల్ లాడ్జి యజమానిని శ్రీ చలసానిని కలవను కోవడానికి ప్రయత్నించగా కాదు స్టాలు కానందున ఆ ప్రయత్నాన్ని విరమించుకొని లాడ్జికివచ్చి ముఖం కడుక్కొంటున్న సమయంలో ఎవరో వచ్చి శ్రీ చలసానిని పొడిచి తుపివేసినట్లు లాడ్జి యజమానికి చెప్పినట్టు పోలీసుఅధికారులు తెలియచేశారు. అందరు లాకులపైపుకు పరుగెత్తుకు వెళ్ళిన ముగ్గురు వ్యక్తులు లాడ్జి యజమానికి తెలిసినవారేనట.

రిక్షా డ్రైవరు చెప్పిన సమాచారం ప్రకారం అందరు లాకు దాటి స్లూయిస్ ఎక్కడికి రిక్షాను నడిపిస్తున్న సమయంలో సుమారు ఎనిమిదిమంది రిక్షా వున్న వెంకటరత్నంను బయటకులాగి మీద పొడవడం జరిగిందని అన్నారు.

నల్గొండలో బస్సు డిపోకు ప్రారంభోత్సవం

నల్గొండ, మార్చి 20— అక్షరాభివృద్ధిలో, పరిశ్రమల విస్తరణలో రవాణా సౌకర్యాలు ప్రధానస్థానం వహిస్తాయని నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓబయ్య ఉగాదినాడు ఇక్కడ బస్సు డిపోకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. నిరక్షరులకు ఉద్యోగావకాశాలు కల్పించవలసిందని కలెక్టరు రోడ్డు రవాణా సంస్థవారిని కోరారు. నల్గొండ బస్‌డిపోను 14 బస్సులతో ప్రారంభిస్తున్నారని, డిపో భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని హామీ ఇచ్చారు.

రోడ్డు రవాణా సంస్థ అధికారి శ్రీ పి.వి. ఆనంద ప్రసంగిస్తూ, ఆర్. టి. సి. ఇప్పుడు 2,600 బస్సుల కలిగివున్నదని, 20,000 మంది ఈ సంస్థలో పని చేస్తున్నారని చెప్పారు. నల్గొండ బస్సు డిపోవల్ల సరాసరి ప్రయాణీకులకు సౌకర్యం కలుగుతుందని, దేశంలోని అన్ని రవాణా సంస్థలలో ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ నల్గవ పెద్దదని చెప్పారు.

డివిజనల్ కంట్రోలర్ శ్రీ ఎస్.ఎ. క్వాది అతిథులకు స్వాగతం చెప్పారు.

ఉగాది కవి సమ్మేళనం

నల్గొండ, మార్చి 20— జాతీయ సమైక్యతపై ఉగాది వ్యాసం సందర్భంగా ఇక్కడి నాగార్జున ప్రభుత్వ కళాశాలలో కవి సమ్మేళనం జరిగింది. డాక్టర్ పూర్వపాశ్రీరామమూర్తి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు తెలుగు పారమార్థం ఎదారాదికి సమాచార శాఖ జిల్లా సెంట్రల్ లైబ్రరీ యాజమాన్యం చేస్తున్న సేవలను శ్రీరామమూర్తి ప్రశంసించారు.

శ్రీయుతులు కందెర్ల చిన వెంకట రామారావు, అంబడిపూడి వెంకటరత్నం, బృందావనదాస్, దుర్గా ప్రసాదరావు, ఎస్. వెంకటయ్య, విశ్వామిత్ర, ఎం. కృష్ణమూర్తి, కె నాగేశ్వరరావు, బి. అంగయ్య, కె. ఎస్. ఆర్. మూర్తి, బి రాములు, బి కృష్ణారావులు ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

సమాచార శాఖ తరఫున జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ డి. పజ్జనీ సింగ్ కవులకు రచయితలకు సన్మానంచేశారు. ఏలూరు ఎడిషనల్ ఆఫీసర్ శ్రీ ఆర్. ఆర్. రావు తొలుత స్వాగతం చెప్పారు.

జిల్లా సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి శ్రీ నాగేశ్వరరావు వందన సమర్పణచేశారు.

ఖమ్మంలో ఉగాది ఉత్సవాలు

జిల్లా సమాచార కేంద్రంలో నిర్వహణ

ఖమ్మం, మార్చి 20— ఇక్కడి జిల్లా సమాచార కేంద్రం ఆవరణలో ఉగాది ఉత్సవాలను ఏర్పాటుచేశారు. పండుగరోజు ఉదయం వేదపఠనం, పంచాంగ శ్రవణం జరిగింది, తదుపరి జరిగిన కవి సమ్మేళనంలో 14మంది కవులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి వెంకటరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు

జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం అతిథులకు. పత్రికలకు స్వాగతవచనాలు పలికారు.

సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ విజయకుమార్ లలిత సంగీతం. ఎల్లందు శ్రీ ఉన్నికృష్ణ అండ్ పార్టీ శాస్త్రీయ సంగీతం వినిపించారు శ్రీ వేదాంతం మల్లికార్జునశర్మ శిష్యులు భరతనాట్యం ప్రదర్శించారు.

బొబ్బిలిలో కవి సమ్మేళనం

బొబ్బిలి, మార్చి 20— ఉగాదిపండుగ సందర్భంగా ఈ నెల 16న ఇక్కడ సమితి కార్యాలయంలో ఏర్పాటయిన కవి సమ్మేళనంలో కవులు శ్రీయుతులు పిల్లింటి అప్పలస్వామి, రఘువర్మ, లక్ష్మీనాథ శూర్యారావు, శ్రీనివాసరావు, భాను కోటలక్ష్మీనారాయణ, వి. జె. శర్మ, వెంకటరావు, కుమారి జయలక్ష్మి పాల్గొని స్వీయకవితాగానం చేశారు.

కవి సమ్మేళనానికి కోదూరు శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులకు బ్లాక్ అప్లికేంట్ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ సన్మానం చేశారు.

నరసరావుపేట సమితి అధ్యక్షపదవి

శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, మార్చి 20— గుంటూరు జిల్లా నరసారావుపేట పంచాయతి సమితి అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో శ్రీ కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కొమ్మిది ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ప్రత్యర్థి శ్రీ పిత్తుపాటి కొండారెడ్డికు ఓటు శ్రీ వెంకటేశ్వరరెడ్డికి 29 ఓట్లు వచ్చాయి ఒక ఓటు చెల్లలేదు.

కానవచ్చుటలుగా ఎన్నికైన శ్రీ దొండేటి కృష్ణారెడ్డి సమితి అధ్యక్షపదవికి రాజీనామా చేసినందున ఈ ఎన్నిక జరిగినది.

ఆర్. డి. ఓ. ఎస్. నాగభూషణరావు ఎన్నికను నిర్వహించారు.

ఆంధ్ర కేసరి శత జయంతి

నరసరావుపేట, మార్చి — 20స్థానిక విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యాన "ఆంధ్ర కేసరి" బంగారుపూరి ప్రకాశంపంతులు శత జయంతి ఉత్సవాలు ఇటీవల జరిగాయి.

ఈసందర్భంలో సేవాసమితివారు నడుపుచున్న విశ్వకర్మ విద్యార్థులు హాస్టలు "పొట్టి శ్రీరాములు" వెనుకబడిన తరగతుల వారికిల హాస్టలు వార్షికోత్సవాలుకూడా జరిగాయి.

బహుమంగళపరుకు జిల్లా సోల్ వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ కె. సాల్మన్ అధ్యక్షత వహించారు. ప్రకాశంగారి పట్టాభిషేకం, ప్రముఖ అడ్వొకేటు శ్రీ ఎస్. రంగారావు ప్రసంగించారు.

తొలుత శ్రీ తుమ్మల రామకోటయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎం. వి. రాఘవాచార్యులు, శ్రీ ఎల్. ఎస్. కర్మ సూనాన విద్యావిధానం గురించి వివరించారు.

విశ్వకర్మ సేవాసమితి కార్యదర్శి శ్రీ కందేవు వీరాదారి వార్షిక వివేదికను చదివారు.

"ఎన్నికల తీర్పును గౌరవించండి"

మార్కిస్టులకు సి. పి. ఐ. కార్యదర్శి రాజేశ్వరరావు విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 20— ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల పరిణామాలు. కాంగ్రెసు తన వాగ్దానాలను అమలుజరిపాలని ప్రజలు స్పష్టంగా కోరుతున్నట్టు అర్థం చేసుకోవడం చేస్తున్నాయని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నిన్న ఇక్కడ అన్నారు.

అలా అమలుజేయని పక్షంలో ప్రజలు ఆ పార్టీని అధికారంలో నుంచి తొలగించగలరని ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని బహిష్కరించామని బెదిరింపులు చేయకుండా, ఎన్నికల పరిణామాలను గౌరవించాలని శ్రీ రాజేశ్వరరావు మార్కిస్టు పార్టీకి విజ్ఞప్తి చేశారు.

బహిరంగసభకు తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కళ్యాణసుందరం కూడా ప్రసంగించారు. డి ఎం. కె. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి బదులు, తమను కూలద్రోయాలని కేంద్రం ప్రయత్నిస్తున్నదంటూ ప్రచారం చేస్తున్నదని అయన విమర్శించారు.

డిక్ సమగ్రతకు ప్రమాద కారణమైన రాష్ట్ర స్వయం ప్రతిపత్తి కోర్కెను అయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

పశ్చిమగోదావరిజిల్లాలో పదిహేను వేల ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు

నిర్వహించినట్టు జిలా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వెల్లడి

ఏలూరు మార్చి 20 — పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి 15,000 మందికి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్టు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి తెలియజేశారు.

జిల్లాలో "బ్యూటెక్మీ" అధికంగా ప్రచారం పొందుతున్నదని అయన అన్నారు. ప్రజలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తిగా అమలు చేసికుంటున్నారన్నారు.

ఈ మాసాంతానికి 16,000 ఆపరేషన్లు పూర్తిచేయగలమన్న ఆశాభావాన్ని అయన వ్యక్తపరిచారు భీమవరం. తణుకు కాకినాడ పట్టణాలలో నిర్వహిస్తున్న బ్యూటెక్మి శిబిరాలు ప్రోత్సాహకరమైన పరిణామాలను ఇచ్చినట్టు అయన తెలియజేశారు.

జిల్లాలో వైద్య సదుపాయాలకు సంబంధించి తీసుకున్న చర్యలను వివరిస్తూ, కొన్నారు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రులకు అంబులెన్స్ వ్యాన్లను ఏర్పాటుచేస్తున్నట్టు డాక్టరు నరసింహం తెలియజేశారు.

కాకినాడ, చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎముకల సంఖ్య పెంచుతున్నట్టు అయన తెలియజేశారు.

పాలకొల్లు, భీమవరం, తణుకు ఆసుపత్రులలో బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్టు కూడా ఆయన ప్రకటించారు.

నరసరావుపేట: నాయీ బ్రాహ్మణ

సంఘ నాయకులు త్రిమూర్తులు బ్రహ్మానందం గారికి ఇటీవల ఇక్కడ సన్మానం జరిగినది. పట్టణాలలో బ్రాహ్మణసంఘం కార్యాలయంలో జరిగిన సభలో వెనుకబడిన తెగల సంఘం నాయకులు పలువురు శ్రీ బ్రహ్మానందం వృత్తిసంఘాలను ఏర్పాటుచేసి వుపాధి కుటుంబ యంత్రణ అవసరాన్ని పూర్తిగా అర్థం చేసికుంటున్నారన్నారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి వెంకటరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు

జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం అతిథులకు. పత్రికలకు స్వాగతవచనాలు పలికారు.

సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ విజయకుమార్ లలిత సంగీతం. ఎల్లందు శ్రీ ఉన్నికృష్ణ అండ్ పార్టీ శాస్త్రీయ సంగీతం వినిపించారు శ్రీ వేదాంతం మల్లికార్జునశర్మ శిష్యులు భరతనాట్యం ప్రదర్శించారు.

కంభంపాడు గ్రామంలో వడ్డెర కాలనీ నిర్మాణం

నందిగామ తహసీల్దారుచే నగదు సహాయం అందచేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, మార్చి 20— నందిగామ తాలూకా కంభంపాడు గ్రామంలో వడ్డెర కాలనీ నిర్మించడానికి ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో వడ్డెలు ఇంటి నిర్మాణం కొనడానికి వీలుగా ఒక్కొక్కరికి నూరు రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ కాలనీలో నివసించే వడ్డెలకు లోగడ బాలాకాలంకిందటే మంత్రి శ్రీ సిద్ధారెడ్డి ఎట్లాలు అందజేశారు. ఇప్పుడు అక్కడ కాలనీ నిర్మాణానికి సహాయం చేయడానికి ప్రభుత్వం పూనుకున్నది.

ఇటీవల కంభంపాడు గ్రామంలో గ్రామాధికారుల కార్యాలయం ఆవరణలో జరిగిన ఒక ఉత్సవంలో నందిగామ తాలూకా తహసీల్దారు శ్రీ ఆదినారాయణ 39 మంది వడ్డెలకు ఈ మొత్తాలను అందజేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ భండారు సత్యమూర్తి ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

గ్రామాధికారి శ్రీ భండారు వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలి ప్రకటన

ఏలూరు మార్చి 20— ఈ నెల 13 వ తేదీన "ఆంధ్రజ్యోతి"లో ప్రచురితమైన పశ్చిమ గోదావరిలో కాంగ్రెస్ పార్టీ అడు అసెంబ్లీ సీట్లు సమర్థవదానికి కారణాలకు సంబంధించిన వార్తలలో అంగాలను జిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షురాలు కుమారి అదంట కళావతీదేవి ప్రస్తావించి ఈ కింది వివరణలతో ఒక ప్రకటన చేశారు.

"ఈ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అడు స్థానాలు దక్కకపోవడానికి దార్యత కలిగిన కాంగ్రెస్‌వాదులు పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా బహిరంగంగా పనిచేయడం, కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కూడా వారితో కలవడంముఖ్యకారణమని కుమారి కళావతీదేవి ప్రకటనలో తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లా రైలు ప్రయాణీకుల సంఘం

కాకినాడ మార్చి 20— తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ పట్టణ ప్రయాణీకుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఇక్కడ ఒక బహిరంగసభ జరిగింది. ఏలూరు న్యాయవాది శ్రీ జె లక్ష్మన్న అధ్యక్షతవహించారు.

రైల్వే వసతుల విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌కు పూర్తిగా విధ్వంసం జరుగుతున్నారని, ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, కార్యద

రాబీ పంటల ధరల నిర్ణయం సమస్య

వచ్చేనెలలో ఆహార మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 20 —

రాబీ పంటలకు ధరలు నిర్ణయించే విషయం పరిశీలించడానికి వచ్చే నెల ఎనిమిదవ తేదీన రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశం జరుగుతుందని కేంద్ర వ్యవసాయ ఆహార శాఖల స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఈ సందర్భంలో ఆయన సభలో వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ప్రారంభించిన చౌక దుకాణాలు అర్బన్ ప్రాంతాలలో నెలకొల్పిన వాటికి రెండున్నర రెట్లకు మించి వున్నాయని అన్నారు.

సభ్యుడు శ్రీ కృష్ణచంద్ర అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర సహాయ మంత్రి శ్రీ షిండే జవాబు చెబుతూ రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతంలోని చౌక దుకాణాలను పటిష్టం చేసి వాటికి ఆహార ధాన్యాలు పంపిణీ చేయడానికి విస్తృతమైనస్థాయిలో చేయడమేకాక చౌక దుకాణాలలో అమ్మే ఆహార ధాన్యాలకు సరసమైన ధరలను నిర్ణయించడం జరిగిందని అవసరాన్ని బట్టి ఆయా ప్రాంతాలలో మరికొన్ని చౌకడిపోలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.

డాక్టర్ రణేన్ సేన్ అడిగిన మరొక ప్రశ్నకు ఆయన సమాధానంచెబుతూ మంచి రకం ఆహారధాన్యాలు అమ్మే కొన్ని చౌక దుకాణాలలో నాసిరకం బియ్యం విక్రయించినట్లు తెలియవచ్చిందిని, ఇకముందు ఆ విధంగా జరగకుండా వుండేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.

చౌక దుకాణాలలో నాణ్యమైన మంచి రకం ఆహారధాన్యాలు అమ్మకం అయ్యేటట్లు చూడడం జరుగుతుందని కేంద్ర సహాయ మంత్రి శ్రీ షిండే హామీఇచ్చారు. దేశంలో 1.21 లక్షల చౌక దుకాణాలున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆహారపదార్థాలలో కల్తీ నిరోధానికి చర్యలు

ఆహార పదార్థాలలో కల్తీ జరుగకుండా నిరోధించడానికి విధించిన చట్టంలో కల్తి నేరం చేసిన వారికి తక్కిన శిక్షలు పడిందడానికి వీలు కల్పించనంత వరకు ఆహార పదార్థాలలో జరిగే కల్తీని పూర్తిగా నిరోధించడం సాధ్యం కాదన్న విషయాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ అంగీకరించారు.

శ్రీ మోహన్ స్వరూప్ అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం నిబంధనల మేరకు కల్తీ నేరాలను నిరోధించడానికి ఇదివరకే గట్టి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చట్టాన్ని కఠినదిట్టంగా అమలు పర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని ఆయన చెప్పారు.

కల్తి నేరాలకు పాల్పడినవారికి జరిమానా విధించడానికి వీలున్నదని కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ తెలిపారు.

తన మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘం ఈ సరుకులకు శిక్షలు పడించే విషయం గురించి పరిశీలించింది. పంచు సభ్యులు తప్పులలోని లోటుపాట్లను గమనించి వాటిని సవరించాలని సూచిస్తే అవసరం తప్పకుండా దానిని మరింత ఎటిషంగా అమలు పర్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి శ్రీ దీక్షిత్ చెప్పారు.

సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్ కార్యక్రమాల పరిశీలనకు ఉన్నతాధికార సంఘం

సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ కార్యక్రమాల పరిశీలనకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని త్వరలో నియమిస్తున్నట్టు కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షేర్ సింగ్ నేడు లోకసభలో తెలిపారు.

దేశంలో ఈ రెండు శాఖల కార్యక్రమాలు ఒకే రీతిలో అమలు జరిగడంలేదన్న విషయాన్ని సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్ సింగ్ అంగీకరిస్తూ దేశవ్యాప్తంగా వీటిని ఒకే పద్ధతిలో అమలు పర్చడానికి తీసుకోవలసిన చర్యలను గురించి కొత్తగా ఏర్పాటయ్యే ఉన్నతాధికార సంఘం నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తుందని శ్రీయుతులు ఎదుదాస్ పటేల్, ప్రసన్నభాయ్ మెరిహాలకు హామీయిచ్చారు.

ఈ ఉన్నతాధికార సంఘాన్ని నియమించడంలో జాప్యం జరిగినట్లు ఆయన ఒప్పుకొన్నారు 1969 లోనే పార్లమెంటు సభ్యుల సలహాసంఘాన్ని ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటుచేయాలని సూచించిందని, అప్పటి నుంచి అది పరిశీలనలో వున్నదని, ఇక ఆలస్యం జరగదని అన్నారు

పార్లమెంటరీ సంఘం చేసిన సూచనలలో పేర్కొన్న కియమ నిబంధనలను సవరించవలసి వున్నదని ఈ సలహా సంఘం ఉన్నతాధికార సంఘ సభ్యులు నియామకాన్ని సూచించిన వ్యక్తుల (సభ్యుల) పేర్లు ప్రభుత్వానికి ఆమోదకరంగా లేవని కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ షేర్ సింగ్ చెప్పారు.

గృహ నిర్మాణాలకు జాతీయ విధానం

దేశంలో కొనసాగుతున్న వివిధ గృహ నిర్మాణాలకు సంబంధించిన విషయాలలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని రూపొందించడానికి ఎరిక్సన్ జరుగుతున్నాయని, ఈ సందర్భంలో వచ్చే నెలలో ఢిల్లీలో ఒక సెమినార్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుందని కేంద్ర పట్టణ, గృహనిర్మాణాల శాఖ మంత్రి శ్రీ ఇ. కె. గుజ్రాల్ నేడు లోకసభలో చెప్పారు.

గృహ నిర్మాణాలకు జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని రూపొందించడానికి జరుగుతున్న పరిశీలనలో స్థానిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని, వాటి ప్రాతిపదికపై పరిశీలన కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

వచ్చేనెలలో ఇక్కడ ఏర్పాటయ్యే సెమినార్‌లో వాల్లాన్సే ప్రైవేట్ పబ్లిక్ రంగాలకు చెందిన గృహ నిర్మాణ సంస్థల ప్రతినిధులు తెచ్చే అభిప్రాయాలను పరిశీలనలోకి తీసుకొనడం జరుగుతుందని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

గృహనిర్మాణాల జాతీయవిధానం ఎప్పుడు వెలుగులోకివచ్చేది చెప్పడం సాధ్యంకాదని, దానికి కాలపరిమితి అంటూలేదని కేంద్ర సహాయమంత్రి శ్రీ గుజ్రాల్ పత్యుడు అడిగిన ప్రశ్నకు చెప్పిన జవాబులో తెలిపారు

బెనారస్ యూనివర్శిటీ కాంపస్‌లో ఆర్. ఎస్. ఎస్. ఆఫీసు

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బెనారస్ హిందూ యూనివర్శిటీ కాంపస్‌లో అక్రమించుకున్న భవనాన్ని ఖాళీ చేయలేదని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు లోకసభలో తెలియచేశారు.

ఆర్. ఎస్. ఎస్ చేత భవనాన్ని ఖాళీ చేయించాలని కోరుతూ యూనివర్శిటీ అధికారులు స్థానిక కోర్టులో దావా వేశారని ఆయన చెప్పారు.

కోర్టులోవున్న ఈ దావా వ్యవహారం తేలనంతవరకూ బెనారస్ హిందూ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అవసరమైన చర్యలు తీసుకుంటారని శ్రీ హసన్ తెలిపారు.

బంగ్లా శరణార్థుల వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 20 — మార్చి 12 వ తేదీ నాటికి మొత్తం 97,76 864 మంది బంగ్లా శరణార్థులు వ్యవసాయానికి తిరిగి వెళ్ళారని కేంద్ర, కార్మిక, పునరావాస శాఖల మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ మొన్న రాజ్యసభకు తెలియజేశారు.

ఇంకా 1.22 451 మంది శరణార్థులు వెళ్ళవలసివున్నదని ఆయన అన్నారు.



ఢాకాలో ప్రధాని ఇందిరా గాంధి బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ అబూసయద్ చౌధురిని కలుసుకున్నప్పటి ఫొటో

రంజీట్రోఫీ క్వార్టర్ ఫైనల్సులో మైసూరు అఖండ విజయం

314 పరుగుల తేడాతో రాజస్థాన్‌ను ఓడించి సెమీ ఫైనల్సుకు చేరిక

బెంగుళూరు, మార్చి 20 —

ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్వార్టర్ ఫైనల్సు క్రికెట్ పోటీలో కడపటి రోజున ఆట ప్రారంభించిన 15 నిమిషాలలో రాజస్థాన్ జట్టును 314 పరుగుల తేడాతో ఓడించి, మైసూరు జట్టు సెమీఫైనల్సుకు చేరుకున్నది.

బొంబాయిలో మార్చి 31 నుంచి నాలుగు రోజులు పాటు జరిగే సెమీ ఫైనల్సుపోటీలో మైసూరు జట్టు బొంబాయి జట్టుతో ఆడుతుంది.

కడపటి స్కోరు: మైసూరు మొదటి ఇన్నింగ్సు 223. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్సు 114 మైసూరు రెండవ ఇన్నింగ్సు 328. రాజస్థాన్ రెండవ ఇన్నింగ్సు 123.

స్కోరు వివరాలు: రాజస్థాన్ రెండవ ఇన్నింగ్సు: సూర్యవీర్ సింగ్ బి విజయకుమార్ 10, లక్ష్మణ్ సింగ్ ఎల్. చంద్రశేఖర్ 54, పి. శర్మ ఎ. కిర్మాని పి. బి. చంద్రశేఖర్ 4, బి బెంజమిన్ పి. లక్ష్మి నారాయణ్ బి ప్రసన్న 18. ఎస్. దురాని ఎ. రఘునాథ్ బి, చంద్రశేఖర్ 2 ఎస్. హుస్సేన్ నాటౌట్ 10, పి. రాయ్ పి రఘునాథ్ బి. ప్రసన్న 1. కె. పటౌడి పి. రఘునాథ్ బి. చంద్రశేఖర్ 71, పరాంసింగ్ ఎల్. ప్రసన్న 4, పి డి. జోషి బి. చంద్రశేఖర్ 2, ఎక్స్‌ట్రాలు 7, మొత్తం 123

వికెట్ల పతనం: 1.27, 2.67, 3.68 4.86, 5.90, 6.90, 7.94, 8.107, 9.120,

బౌలింగ్ వివరాలు.

కె జి. సురేష్ 6-3-11-0

బి. ఎస్. విజయకుమార్ 11-3-36.1

బి. ఎస్. చంద్రశేఖర్ 15.1-5-40.5

ఇ ఎ. ఎస్. ప్రసన్న 17-5-35.4

విజయ్ అమృత్‌రాజ్‌కు పురుషుల సింగిల్స్ టైటిల్

న్యూఢిల్లీ, మార్చి 20 — ఇక్కడ జరుగుతున్న ఉత్తర భారత లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో విజయ్ అమృత్‌రాజ్, అమెరికా దేశీయుడు ఎ. నీలైను 4.6, 6.8 స్కోరుతో ఓడించి పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెల్చుకున్నాడు.

బీహారు జట్టుపై బొంబాయి విజయం

బొంబాయి మార్చి 20 — బీహారు జట్టు ఇన్నింగ్సు 13 పరుగుల తేడాతో ఓడించి బొంబాయి జట్టు సెమీఫైనల్సుకు చేరుకొన్నది.

స్కోరు: బొంబాయి మొదటి ఇన్నింగ్సు 504. బీహారు మొదటి ఇన్నింగ్సు 171. బీహారు రెండవ ఇన్నింగ్సు 320.

సెమీఫైనల్సులో బొంబాయి జట్టు మైసూరు జట్టుతో ఆడగలదని భావిస్తున్నారు.

ఎనిమిది వికెట్లకు 107 పరుగులు

రంజీ ట్రోఫీ క్వార్టరు ఫైనల్సులో మూడవరోజు ఆట ఆఖరుకు రాజస్థాన్ జట్టుస్కోరు

బెంగుళూరు, మార్చి 20—నాలుగు రోజుల రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్సులో మూడవ రోజున నేడు ఆట ముగిసేసమయానికి రాజస్థాన్ జట్టు ఎనిమిది వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. మైసూరుపై విజయం సాధించడానికి ఇంకా ఒకరోజు వ్యవధిలో రాజస్థాన్ జట్టు 438 పరుగులు చేయవలసి వుంటుంది.

రెండవ ఇన్నింగ్సులో 107 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయిన రాజస్థాన్ జట్టు అపజయం అంచులపై ఊగిసలాడుతున్నది.

మొదటి ఇన్నింగ్సులో 109 పరుగులు ఆధిక్యత సంపాదించిన మైసూరు, రెండవ ఇన్నింగ్సులో 328 పరుగులు చేసి మొత్తం 437 పరుగుల ఆధిక్యత పొందివుంది.

కడచిన రాత్రి స్కోరు నాలుగు వికెట్లకు 171 పరుగులతో నేడు ఆట ప్రారంభించిన మైసూరు జట్టు తోటి విరామసమయానికి ముందు మరో 122 పరుగులు చేసింది. అయితే లంచ్ తరువాత 25 నిమిషాలకే వారి మొదటి ఇన్నింగ్సు ముగిసింది. అంటే 336 నిమిషాలలో 328 పరుగులు, 93 ఓవర్లు చేసింది.

విజయకృష్ణ ప్రతిభ

అయితే ఈ ఇన్నింగ్సులో చెప్పుకోదగ్గ విశేషం వి. విజయకృష్ణ ఔటు కాకుండా 71 పరుగులు చేయడం.

స్కోరు 287 వద్ద వుండగా అతడి ఆటకు ముగ్ధులైన 15 వేల మందికి పైగా ప్రేక్షకులు విజయకృష్ణను అభినందించడానికి నిలువగుమికూడారు, కొందరు అతనిని భుజాలపై ఎత్తుకొని హర్షధ్వానాలు చేశారు. అయితే పోలీసులు వారిగత్తుకొని రావడంతో అతనిని అమాంతం వదిలిపేసి చెల్లా చెదరయ్యారు. ఇందుకు పరిణంగా విజయ కృష్ణకు మోకాలి వద్ద చిన్న గాయం తగిలింది. అటను ఎని విమిషాలపాటు నిలిపివేశారు. గాయం తగిలినా లక్ష్యపెట్టక విజయకృష్ణ ఆటను కొనసాగించాడు.

విజయం సాధించడానికి ఇంకా 438 అవసరమైవుండగా, రాజస్థాన్ జట్టు రెండవ ఇన్నింగ్సును ప్రారంభించింది.

కొత్త మిగ్-21 విమానం

న్యూఢిల్లీ, మార్చి 20 — సోవియెటి సమూనాను అభివృద్ధిపరచి నిర్మించే మొదటి మిగ్ - 21 విమానాన్ని భారత వైమానిక దళం 1973-74 లో స్వీకరిస్తుంది.

హిందూస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ ఇప్పటికే రూ విమానాల ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే, నిర్మాణం పూర్తికావడం నిదుదలచేయడం 1973 - 74 లో జరుగుతుంది.

హిందూస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ కొత్తగా ఒక హెలికాప్టరు కర్మాగారాన్ని బెంగుళూరు డివిజన్‌లో నిర్మిస్తున్నది. ఎస్. ఎ.316 అనే ఈ కొత్తరకం హెలికాప్టర్లను త్వరలోనే ఉత్పత్తిచేయడం ప్రారంభిస్తారు.

పశ్చిమ బెంగాల్ ఎన్నిక ఫలితాలు

ప్రధాని ఇందిర సంతృప్తి

కలకత్తా, మార్చి 20 — పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల పరిణామాల వల్ల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఢిల్లీ బయలుదేరే ముందు శ్రీమతి ఇందిరా గాంధి దమ్ దమ్ విమానాశ్రయంలో వచ్చి కలవారితో మాట్లాడుతూ, "సమస్యలను పరిష్కరించుకొనడానికి ఇప్పుడు కష్టించి పనిచేయవలసివున్నదని" ఆమె అన్నారు.

ఢాకానుంచి ఢిల్లీ వెళుతూ ఇక్కడకు వచ్చిన వెంటనే శ్రీమతి గాంధి ముఖ్యమంత్రిగా ఎన్నికైన శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్‌ను, ఇతర కాంగ్రెసు నాయకులను అభినందించారు.

బంగ్లా ప్రెసిడెంట్‌తో ఇందిరా గాంధి చర్చలు

ఢాకా, మార్చి 20 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడనుంచి స్వదేశం బయలుదేరడానికి ముందు బంగ్లాదేశ్‌తో బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ అబుసయ్యద్ చౌధురిని కలుసుకొన్నారు. ఆయనతో శ్రీమతి గాంధి 30 నిమిషాలు చర్చలు జరిపినట్టు బి.ఎస్.ఎస్ తెలియజేసింది.

రాజ్యాంగంలో రాష్ట్రాలకు చాలినన్ని అధికారాలు

డి. ఎం. కె. స్వయంప్రతిపత్తి నినాదంపై కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి విమర్శ

మద్రాసు, మార్చి 20 —

తమిళనాడు ప్రభుత్వం కేంద్రంతో సహకరించే పైభరిని అవలంబించడమో లేక రాష్ట్ర స్వయం ప్రతిపత్తి అన్న ముసుగుతో కేంద్రాన్ని ఎదుర్కోవడమో స్పష్టంగా తెలియజేయాలని కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం విన్న ఇక్కడ కోరారు.

అరియకుప్పం అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెసు విజయాన్ని పురస్కరించుకొని కాంగ్రెసు పార్టీ ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు

కాంగ్రెసుతో తమ పార్టీకిగల ఎన్నికల ఒప్పందం భగ్నమయినప్పటికీ కేంద్రంతో తమ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని శ్రీ కరుణానిధి చేసిన ప్రకటనకు శ్రీ సుబ్రహ్మణ్యం హృదయపూర్వక స్వాగతం చేశారు. అయితే ఈ విధమైన మాటలు మాత్రమే చాలవని, వాటిని అమలు జరపాలని ఆయన అన్నారు.

డి. ఎం. కె. నాయకులు ఉపన్యాసాలు, వ్రాతలు వల్ల, వారు వృత్తిరీత్యా విద్యాయితీగా వుంటున్నారా అన్న ఆశ్చర్యం కలుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రాజ్యాంగంలో రాష్ట్రాలకు చాలినన్ని అధికారాలున్నాయని ఆయన అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రతిపత్తి అన్న నినాదం ద్వారా, ప్రజలను సమస్యలనుంచి మళ్ళించడానికి చేసే ప్రయత్నమేనన్న అనుమానం కలుగుతున్నదని అన్నారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల పరిణామాలు, ప్రజలలో ప్రధానమైన, అసమాన్యుడయ విధానాలపైనగల అవగాహనలనిర్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖ మంత్రి శ్రీ మోహన కుమార మంగళం అన్నారు.

కాంగ్రెసు పార్టీ తన ఎన్నికల వాగ్దానాలను అమలు పరచ నిశ్చయించిందని ఆయన అన్నారు.

500 మంది ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంట్

భుట్టో ప్రభుత్వం చర్య

రావల్పిండి, మార్చి 20 — పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర్వుల క్రింద దేశంలో 500 మంది ప్రభుత్వోద్యోగులను ముందుగా రిటైర్ చేసినట్లు తెలుస్తున్నది

ఇందులో 281 మంది పంజాబ్ రాష్ట్రానికి చెందినవారు కాగా, 165 మంది వాయవ్య సరిహద్దు రాష్ట్రానికి, 75 మంది సింధ్‌కు చెందినవారు.

అంతకుముందు 1300 మంది ప్రభుత్వోద్యోగులను రిటైర్ చేశారు.

అలెక్ డగ్లస్‌హ్యూమ్ లాహోర్ ఆగమనం

లాహోర్, మార్చి 20 — బ్రిటిష్ విదేశాంగ మంత్రి సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టోతో చర్చలకు గత రాత్రి ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడ ప్రకటనచేస్తూ ప్రెసిడెంట్ భుట్టోను కలుసుకొనడంతో తనకు సంతోషకరంగా వున్నదని, ఆయనతో ఉభయులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించగలనని చెప్పారు.

"కామన్వెల్త్‌లో పాకిస్తాన్ సంబంధాల విషయం పాకిస్తాన్‌కు సంబంధించినట్టిది" అని హ్యూమ్ చెప్పారు.

చావుబ్రతుకులమధ్యనున్న తండ్రి ప్రాణంకన్న
తన పేరాశే మిన్న!
ఇంటి బాధ్యత మాత్రం మన్న
పేరుకి మాత్రం కుటుంబంలో పెద్దన్న
జోగయ్య ఇతని పేరు!
చూడాలి తప్పకుండా ఇతన్ని మీరు! నేడే చూడండి!

నవభారత్ మూవీస్
రైతుకుటుంబం
దర్శకులు వి.విసుబ్బారావు
ఎన్.త్రివికాకరావు
కథ-మాటలు తాపీ ధర్మారావు

లక్ష్మి పిక్చర్స్

ఆంధ్రజ్యోతి వచిత్ర వారపత్రిక చదవండి.

తప్పక చూడండి!
గాలికబురుల్లు ఎలా పుడుతాయి? గోరంతా నిజాన్ని కొండంతచేసి పుకార్లుపుట్టించడం ఎలా? చెప్తా! రండి!!
జెమినిసమర్పించు
కలెక్టర్ జానకి
ఈస్ట్‌మన్ కలర్

VOLTAS



దానిని గూర్చి సందేహం లేదు. ఇంటర్నేషనల్ బి-275 భారతదేశంలో అత్యంత విరివిగా సిఫారసు చేయబడిన ట్రాక్టరు అయివున్నది మరి అది అత్యంత జనాదరణ పొందుటకు గల నాలుగు ముఖ్య కారణాలు ఇవిగో:

- 4-సిలెండర్లు 35 హా.ప. ఇంజన్ మీకు తక్కువ ఖర్చుతో, గరిష్ఠ శక్తిని ఇస్తుంది.
- 10 విభిన్న వేగాలలో పనిచేస్తుంది. సర్దుబాటు చేసుకొనుట ఎంతో తేలిక!
- తదనుగుణమైన వ్యవసాయక యంత్ర సామగ్రి...నాగళ్ళు, చల్లుడు పనిముట్లు, కల్టివేటర్లు, ట్రైలర్లు మొదలైనవి. ప్రతి అవసరానికి తగినవి.
- విడిభాగములు తేలికగా దొరకును.

తయారు చేయువారు:
ఇంటర్నేషనల్ ట్రాక్టర్ కం. ఆఫ్ ఇండియా లిమిటెడ్
లాండివిలి (ఈస్ట్), బొంబాయి-67.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
వోల్టాస్ లిమిటెడ్
ఎగ్రో-ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్ డివిజన్
హెడ్ ఆఫీస్: బొంబాయి-1
బొంబాయి-33 • కలకత్తా • మద్రాసు • కొత్త ఢిల్లీ, బెంగుళూరు • లక్నో • అహమ్మదాబాదు, సికింద్రాబాదు • పాట్నా, కొచ్చిన్ • భోపాల్ • చండీగర్ జైపూర్

INTERNATIONAL TRACTOR

ఇంటర్నేషనల్ బి-275తో నేను నా పొలంలో బంగారం పండిస్తాను! మీరు కూడా ఒకటి ఎందుకు కొనగూడదు? మీరు ఎంతో కాలం వేచియుండనక్కర లేదు కూడా!

PRESYN/IT/1/172/TEL

ఇంటర్నేషనల్ ట్రాక్టర్ బి-275 భారతదేశంలో సర్వాధిక అమ్మకంగల ట్రాక్టర్

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్ అగ్రో-ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్ డివిజన్ 87/డి, రాష్ట్రపతి రోడ్డు సికింద్రాబాదు, (ఆంధ్ర)
డీలర్లు: ఆటో డీజిల్ వర్క్స్ బాలేపల్లి గూడెం • శ్రీ గోపాల్ ఆటో వర్క్స్ సెస్ వల్లభాయి స్ట్రీట్, కాకినాడ-1 • కిషోర్ బ్రదర్స్ బజాజ్ టాంక్, 250/4, గ్రాండ్ ట్రంక్ రోడ్డు, గుంటూరు-1 • గారపాటి నరేష్ (1959) గాంధీ నగర్, విజయవాడ-3 • కర్నూలు ఆటో కార్పొరేషన్ పాత్కు రోడ్డు, కర్నూలు • బాలాజీ ఏజన్సీస్ మీ ఇండస్ట్రీస్ బ్రోడవాన్‌పేట, నెల్లూరు-2 • భారతీయ ఎంటర్‌ప్రైజెస్ 62-సి, సర్దార్ పటేల్ రోడ్డు సికింద్రాబాదు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao